జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php




సంపుటి 4 సంచిక 330 | హైదరాబాద్, సెప్టెంబరు 20 సోమవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



## బాలాపూర్ లడ్డూ మళ్లీ

# సరికొత్త రికార్డ్..

హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి:బాలాపూర్‌లో లడ్డూ మళ్లీ రికార్డ్ సృష్టించింది. 18లక్షల 90వేల రూపాయల ధర పలికింది. మర్రి శశాంక్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ ఈసారి వేలంలో లడ్డూ దక్కించుకున్నారు. నువ్వా..నేనా అన్నట్టు పోటాపోటీగా సాగిన వేలంలో మర్రి శశాంక్ రెడ్డి లడ్డూ దక్కించుకున్నారు. 2019 కంటే లక్షా 30వేల రూపాయలు అధికంగా వచ్చాయి. గతేడాది 17లక్షల 60వేల రూపాయల ధర పలకగా..ఈసారి 18లక్షల 90వేల రూపాయలకు సొంతం చేసుకున్నారు మర్రి శశాంక్‌రెడ్డి. 26 ఏళ్లుగా లడ్డూవేలంపాటలో ప్రత్యేకతను చాటుకున్న బాలాపూర్ గణేశుడు.. ఈ ఏడాది భక్తుల్లో మరింత ఆసక్తిని రేకెత్తించింది. గతేడాది కరోనా కారణంగా బాలాపూర్ లడ్డూ వేలంపాట రద్దు చేశారు. 2019లో బాలాపూర్ లడ్డూ.. రికార్డుస్థాయిలో 17లక్షల 60 వేల రూపాయలు పలికింది. ఈసారి కూడా అదే స్థాయిలో పలకవచ్చని ఉత్సవ సమితి భావిస్తోంది. ఉత్సవసమితి ఆధ్వర్యంలో 9 రోజులపాటు విశేష పూజలందుకున్న బాలాపూర్ వినాయకుడి లడ్డూ వేలం ఈ యేడాది మరింత జోరుగా జరగనుంది. 1994లో 450 రూపాయలతో మొదలైన లడ్డూ వేలంపాట..వందలు వేలు దాటి..రికార్డుస్థాయిలో లక్షలు పలుకుతోంది. సుమారు 20 మంది స్థానికులు, స్థానికేతరుల మధ్య వేలంపాట నువ్వా..నేనా అన్నట్లుగా కొనసాగుతుంది.గత 26 ఏళ్లుగా ఎలాంటి విఘ్నాలు లేకుండా బాలాపూర్ గణేష్ లడ్డూవేలం ప్రతిష్టాత్మకంగా కొనసాగుతోంది. 2020లో కరోనా కారణంగా ఉత్సవ సమితి సభ్యులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని లడ్డూవేలం పాటను రద్దు చేశారు. ఉత్సవసమితి సభ్యులు సీఎం కేసీఆర్‌కు ఆ లడ్డూను అందజేశారు. ఐతే రెండేళ్ల విరామం తర్వాత జరుగుతున్న బాలాపూర్ లడ్డూ వేలం పాట ఎంతో ఆసక్తి రేపుతోంది.2019లో రికార్డుస్థాయిలో బాలాపూర్ లడ్డూ వేలం పాటలో 17లక్షల 60వేల రూపాయలకు కొలను రాంరెడ్డి కైవసం చేసుకున్నారు. 2016లో మేడ్చల్‌కు చెందిన **(మిగతా 2లో..)**

## ఖైరతాబాద్ మహాగణపతి

# గంగమ్మ ఒడికి...

## ఇదే చివరిసారి, వచ్చే ఏడాది నుంచి మరోలా..



హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి: ఖైరతాబాద్‌లో ఈ ఏడాది ప్రతిష్ఠించిన మహా రుద్రగణపతి విగ్రహ నిమజ్జనం పూర్తయింది. ఆదివారం మధ్యాహ్నం 3.25 నిమిషాలకు హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో భారీ విగ్రహాన్ని క్రేన్ల సాయంతో నిమజ్జనం చేశారు. క్రేన్ నెంబరు 4 వద్ద మహా గణపతి నిమజ్జనం జరిగింది. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ట్యాంక్ బండ్‌కు పోటెత్తారు. ఖైరతాబాద్ వినాయక విగ్రహం నిమజ్జనం జరుగుతుండగా పక్కనే ఉన్న భక్తులు పోటీ పడుతూ గణపయ్యతో సెల్ఫీలు దిగారు. ఈ భారీ గణపతి విగ్రహ నిమజ్జనాన్ని ప్రత్యక్షంగా వేలాది మంది భక్తులు కళ్లార్పకుండా తిలకించారు.పంచముఖ రుద్ర మహా గణపతి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ఆదివారం ఉదయం 8.18 గంటలకు ప్రారంభమైంది. భక్తుల కోలాహలం మధ్య శోభాయాత్ర సందడిగా సాగింది. ట్యాంక్ బండ్‌పై తుది పూజల అనంతరం మహా గణపతి నిమజ్జనం కోసం తరలింది. నిమజ్జనం కోసం ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన 4వ నెంబరు క్రేన్‌ను కేటాయించారు. చివరి రోజు మహా గణపతి దర్శనం కోసం ట్యాంక్ బండ్‌కు భారీగా భక్తులు తరలివచ్చారు. 9 రోజులుగా మహాగణపతి దర్శనం కోసం హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చిన సంగతి తెలిసిందే.

**ట్యాంక్ బండ్‌పైనే 600 మంది పోలీసులు**

నవరాత్రుల పూజలందుకున్న వినాయక నిమజ్జనం కొనసాగుతోంది. ఇందుకోసం ట్యాంక్‌బండ్‌పై 15 క్రేన్లు ఏర్పాటు చేశారు. గతంలో 27 క్రేన్‌లను ఏర్పాటు చేయగా, ఈసారి గణనాథుల సంఖ్య తక్కువగా ఉండడంతో వాటిని కుదించారు. ఆదివారం జరిగే సామూహిక నిమజ్జనాన్ని పోలీసులు సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఒక్క ట్యాంక్‌బండ్‌పైనే బందోబస్తు కోసం 600 మంది పోలీసులను మోహరించారు. రెండు క్రేన్లకు ఒక సీఐ, ప్రతి క్రేన్‌కు ఒక ఎస్ఐతో పాటు నలుగురు సిబ్బంది నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.

**ప్రశాంతంగా నిమజ్జనం**

గణేష్ నిమజ్జనం కోసం పోలీసులు అన్నిరకాల **(మిగతా 2లో..)**



## పంజాబ్ ముఖ్యమంత్రి ఉత్కంఠకు తెర

చండీగఢ్, సెప్టెంబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి:పంజాబ్‌కు కాబోయే ముఖ్యమంత్రి ఎవరంటూ కొనసాగుతున్న ఉత్కంఠకు తెరదింపుతూ, తదుపరి ముఖ్యమంత్రి ఇతడేనంటూ పేరు వెల్లడించారు పంజాబ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ హరీష్ రావత్. పంజాబ్‌కు కాబోయే ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్నీ అని ఆదివారం సాయంత్రం తన ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఆదివారం ఆయన పంజాబ్ అసెంబ్లీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. వాస్తవానికి పంజాబ్‌కు కాబోయే ముఖ్యమంత్రులు వీరేనంటూ సుక్జిందర్ సింగ్ రంధావా సహా మరికొన్ని పేర్లు వినిపించాయి. అయితే వీరందరినీ కాదని చరణ్‌జిత్ సింగ్ చన్నీ పేరును కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది. హిందూ నేతను ఎంపిక చేయాల్సి వస్తే రాజ్యసభ సభ్యురాలు అంబికా సోని పేరు ప్రతిపాదించే అవకాశాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో సిక్కు నేతకే సీఎం పగ్గాలు ఇవ్వాలని అంబికా సోని అధిష్టానానికి చెప్పినట్టు తెలుస్తోంది.

## రాష్ట్ర సంపద రాత్రికి రాత్రే పెరిగిందా..?: సంజయ్

కామారెడ్డి,సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర సంపద రాత్రికి రాత్రే పెరిగిందా..? జీడీపీ పెరిగితే నిరుద్యోగ సమస్య ఎందుకు ఉందని సీఎం కేసీఆర్‌ను బీజేపీ నేత బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా ఆదివారం కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో సంజయ్ మాట్లాడారు. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా నిర్మల్ సభలో ప్రసంగించి వెళ్లాక సీఎం కేసీఆర్ మార్క్ రాజకీయం మొదలు పెట్టారని విమర్శించారు. అమిత్‌షా వచ్చి వెళ్లాక ఇంటలిజెన్స్ ఆఫీసర్లను సీఎం కేసీఆర్ పిలిపించుకొని సభ వివరాలను తెలుసుకున్నారని అన్నారు. ఇంటలిజెన్స్ రిపోర్టు బీజేపీకి పాజిటివ్‌గా రావడంతో కేసీఆర్ తన సొంత పత్రికల్లో రాష్ట్ర జీడీపీ పెరిగిందంటూ రాయించుకున్నారని సంజయ్ విమర్శించారు. తెలంగాణ బిడ్డలకు కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఉద్యోగాలు రావన్నారు. త్వరలోనే కేసీఆర్ కుటుంబం నుంచి ఇంకొకరికి ఉద్యోగం రాబోతోందని సంజయ్ తెలిపారు.

## డబ్ల్యూఈఎఫ్ సమావేశానికి రావాలని కేటీఆర్‌కు ఆహ్వానం



హైదరాబాద్ సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి:: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌కు మరోసారి వరల్డ్ ఎకనమిక్ ఫోరం నుంచి ఆహ్వానం అందింది. దావోస్‌లో 2022లో జరిగే డబ్ల్యూఈఎఫ్ వార్షిక సమావేశానికి హాజరు కావాలని కేటీఆర్‌ను డబ్ల్యూఈఎఫ్ ప్రెసిడెంట్ బోర్గే బ్రెండే ఆహ్వానించారు. ఈ సమావేశం జనవరి 17 నుంచి 21 వరకు కొనసాగనుంది. తెలంగాణను సాంకేతిక శక్తి కేంద్రంగా మార్చేందుకు కేటీఆర్ చేస్తున్న కృషిని బోర్గే బ్రెండే ప్రశంసించారు.

**మంత్రి కేటీఆర్ హర్షం**

డబ్ల్యూఈఎఫ్ నుంచి ఆహ్వానం అందుకున్న మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇండస్ట్రీ, ఇన్నోవేషన్ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమాలకు గుర్తింపుగా **(మిగతా 2లో..)**

## తుంగభద్ర డ్యాంకు జలకళ



అయిజ, సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి: కర్ణాటక లోని టీబీ డ్యాం జలకళను సంతరించుకున్నది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర డ్యాంకు వరద నిలకడగా కొనసాగుతుండడంతో పూర్తిస్థాయి నీటి నిల్వ ఉంది. ఆదివారం డ్యాంలోకి ఇన్‌ఫ్లో 15,789 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 15,307 క్యూసెక్కులు ఉంది. 100.855 టీఎంసీల సామర్థ్యం కలిగిన టీబీ డ్యాంలో ప్రస్తుతం పూర్తి స్థాయి నీటి మట్టం 100.855 టీఎంసీల నీటి నిల్వ ఉంది. 1633 అడుగుల నీటి మట్టానికి గాను, 1633 అడుగులు ఉన్నట్లు టీబీ బోర్డు కార్యదర్శి నాగమోహన్, సెక్షన్ అధికారి విశ్వనాథ్ తెలిపారు.

**ఆర్డీఎస్ ఆనకట్టకు వరద ..**

కర్ణాటకలో ఆర్డీఎస్ ఆనకట్ట వరద కొనసాగుతోంది. ఎగువన వర్షాలు కురుస్తుండటంతో పాటు రీజనరేట్ నీరు ఆర్డీఎస్ **(మిగతా 2లో..)**

# నెత్తురోడిన రహదారులు..

## వేర్వేరు ప్రమాదాల్లో 8 మంది మృతి



నాగర్‌కర్నూల్ / నల్లగొండ సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి: రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 8 మంది మృతి చెందారు. నల్లగొండ జిల్లా కట్టంగూరు సమీపంలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండల పరిధిలో చోటు చేసుకున్న ప్రమాదంలో ముగ్గురు మరణించారు.నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం మద్దిమడుగు సమీపంలో ఆర్టీసీ బస్సు ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులను మిర్యాలగూడ సమీపంలోని సూర్యతండా వాసులుగా పోలీసులు గుర్తించారు. మద్దిమడుగు ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లొస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు దేవరకొండ డిపోకు చెందినదిగా పోలీసులు గుర్తించారు.నల్లగొండ జిల్లాలోని కట్టంగూరు సమీపంలో సంభవించిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు మృతిచెందారు. కట్టంగూరు మండలం ముత్యాలమ్మగూడెం శివారులో ఈ ప్రమాదాలు జరిగాయి. ముత్యాలమ్మగూడెం వద్ద హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న కారు కంటైనర్‌ను ఢీకొట్టింది. అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు.మరో ఘటనలో ఆగిఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఈ ప్రమాదాల నేపథ్యంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనాలను తొలగించి ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు.



# ఎస్సై ల పై ఫిర్యాదు చేసిన రాజ్ న్యూస్ రిపోర్టర్

కొడిమ్యాల, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పుడూరు వద్ద జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన ఒక నిరసన కార్యక్రమాన్ని కవర్ చేస్తున్న రాజ్ న్యూస్ జర్నలిస్ట్ పై ఖాకీ యూనిఫామ్ అధికారులు దౌర్జన్యంగా దాడి చేశారు. జర్నలిస్ట్ పై ఖాకీలు చేయివేయడం అంటే పీడిత, బాధిత జనాల పీకనొక్కడం లాంటి చర్యే అవుతుంది. రాజ్యాంగ పరంగా సంక్రమించిన హక్కును వినియోగించుకుంటున్న జర్నలిస్ట్ పై చట్ట వ్యతిరేకంగా, అమానుషంగా దాడికి పాల్పడిన మాల్యాల ఎస్సై నాగరాజు పెగడపల్లి ఎస్సై అశోక్ పై చట్టప్రకారంగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి తదుపరి విచారణకు న్యాయస్థానానికి పంపాలి. మరియు శాఖ పరమైన పనిష్మెంట్ చర్యలు తీసుకోవాలి అలాగే జగిత్యాల జిల్లా ఎస్.పి ద్వారా ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా రాత పూర్వక హామీ ఇవ్వాలని పలు జర్నలిస్ట్ సంఘాలు, మండల ప్రజలు డిమాండ్ చేశారు.



కొడిమ్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగాధర్ అద్వర్యంలో రిపోర్టర్లు పూడూర్ రోడ్డు పై రాస్తా రుకో చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగవ స్థంభం అయిన మీడియా రిపోర్టర్ పై దాడి చేయడం మానవ హక్కులను కాలరాయడం, భారత రాజ్యాంగ చట్టాలను కాపాడే అధికారులు ఆ చట్టాలను ఎలా ఉల్లంఘిస్తున్నారో ఈ సంఘటన ద్వారా అర్థం చేసుకోవచ్చునన్నారు. బాద్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. రాజ్ న్యూస్ రిపోర్టర్ తనపై దాడి చేసిన ఎస్సై ల పై ఫిర్యాదు చేశారు. రిపోర్టర్లకు పలు సంఘాలు, జర్నలిస్ట్ యూనియన్లు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సోషల్ మీడియాలో పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## డబ్ల్యూఈఎఫ్ సమావేశానికి రావాలని కేటీఆర్‌కు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఆహ్వానాన్ని భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం యొక్క స్నేహపూర్వక పారిశ్రామిక విధానాలను తెలియపరిచేందుకు, రాష్ట్రంలో గ్లోబల్ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ఈ ఆహ్వానం మరో అవకాశం అని మంత్రి పేర్కొన్నారు. డబ్ల్యూఈఎఫ్ సమావేశానికి రావాలని ఆహ్వానం పంపిన నిర్వాహకులకు మంత్రి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. 2020, జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశంలో కేటీఆర్ పాల్గొన్న విషయం తెలిసిందే.

## తుంగభద్ర డ్యాంకు జలకళ

(మొదటి పేజీ తరువాయి)

ఆన కట్టకు చేరుతోంది. ఆదివారం ఆర్డీఎస్ ఆనకట్టకు 17,100 క్యూసెక్కులు ఇన్ ఫ్లో ఉండగా, 16,750 క్యూసెక్కుల వరద నీరు ఆనకట్టపై నుంచి దిగువన ఉన్న సుంకేసుల బ్యారే జీకి చేరుతోందని కర్ణాటక ఆర్డీఎస్ ఏఈ డేవిడ్ తెలిపారు. ప్రస్తు తం ఆర్డీఎస్ ఆనకట్టలో 9.5 అడుగుల మేర నీటి మట్టం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 450 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

## బాలాపూర్ లడ్డూ మళ్లీ సరికొత్త రికార్డ్..

(మొదటి పేజీ తరువాయి)

స్కైలాబ్ రెడ్డి 14లక్షల 65 వేలకు దక్కించుకున్నారు. 2017లో తిరుపతిరెడ్డి 15లక్షల 60వేలకు లడ్డూను వేలంపాటలో కైవసం చేసుకున్నారు. 2018లో శ్రీనివాస్‌గుప్తా 16లక్షల 60 వేలకు దక్కించుకున్నారు. అత్యధికంగా బాలాపూర్‌కు చెందిన కొలను కుటుంబీకులే లడ్డూను వేలంపాటలో 9 సార్లు దక్కించుకున్నారు. ఈ యేడాది బాలాపూర్ గణేశుడి లడ్డూవేలాన్ని ఘనంగా నిర్వహించాలని ఉత్సవసమితి నిర్ణయించింది. ఇప్పటివరకూ లడ్డూవేలం పాటలో పాల్గొన్న 18 మంది శాశ్వత సభ్యులు, లడ్డూ దక్కించుకున్న స్థానికేతరులను ఉత్సవసమితి సత్కరించింది. లడ్డూవేలంపాటకు స్థానికులతోపాటు బయటి నుంచి ఆరుగురు వ్యక్తులు వేలంపాటకి ఆసక్తి కనబరిచారు. వారంతా రెండువేలరూపాయలు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. 2019లో 17లక్షలు దాటిన బాలాపూర్ గణేశుడి లడ్డూ ఈసారి 20 లక్షలు పలకవచ్చని ఉత్సవసమితి సభ్యులు అంచనా వేస్తున్నారు. 41 ఏళ్ల చరిత్ర కలిగిన బాలాపూర్ గణపతి నిమజ్జన వేడుకలు ఈ తెల్లవారుజామున ప్రారంభమయ్యాయి. ఐదున్నర గంటలకే ఉత్సవసమితి ఆధ్వర్యంలో ఆఖరిపూజ పూర్తిచేసుకున్న లంబోదరుడు గ్రామ ఊరేగింపుకు బయల్దేరారు. బాలాపూర్?పుర వీధులగుండా అత్యంత భక్తి శ్రద్ధలతో భజన చేస్తూ.. సన్నాయి మేళాల నడుమ ఊరేగిస్తారు. 9 గంటలకు గణపతి ప్రధాన కూడలి వద్దకు చేరుకోగానే వేలంపాట కొనసాగుతుంది. వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న వ్యక్తిని సన్మానించిన తర్వాత ..ట్యాంక్‌బండ్ వరకు 17 కిలోమీటర్ల మేరకు శోభయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతుంది.

## ఎవరికి వారే యమునాతీరే!

చంద్రుగొండ, సెప్టెంబరు 19: టీఆర్ఎస్ పార్టీ చంద్రుగొండ మండల అధ్యక్ష ఎంపిక కోసం ఆపార్టీకి చెందిన అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆదివారం చంద్రుగొండలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అధ్యక్ష ఎంపికపై కార్యకర్తల అభిప్రాయాన్ని మెచ్చా కోరగా ప్రస్తుత అధ్యక్షుడు మాళోత్ భోజ్యా నాయక్‌ని తిరిగి నియమించాలని మెజార్టీ కార్యకర్తలు కోరారు. కొత్తగా పార్టీలో చేరిన దార బాబు పేరును మరికొందరు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవి ఎవరికి దక్కినా పార్టీ అభివృద్ధికోసం అందరు కృషి చేయాలని కోరారు. పదవి రాలేదని అసంతృప్తి చెందవద్దన్నారు. అధ్యక్ష ఎంపికపై కార్యకర్తల అభిప్రాయాన్ని జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి నివేదిస్తామని తెలిపారు. మెచ్చాతో పాటు పరిశీలకులుగా సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరావు, దొడ్డాకుల రాజేశ్వరావు హాజరైయారు.

ఏకతాటిపై నడవాలంటే సీనియర్‌కి ఇవ్వాలి

మండలంలో జరిగిన పంచాయితీ, ఎంపీటీసీ, సహకార సంఘం ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ విజయం సాధించిందంటే నా యకులు, కార్యకర్తను ఏకతాటిపై నాయకత్వం నడిపించటం వల్లే సాధ్యమైయిందనే అభిప్రాయం కార్యకర్తలలో నెలకుంది. ప్రతి గ్రామంలో చిన్నా, పెద్దా నాయకులు, కార్యకర్తలతో సత్సంబంధాలు కలిగిన నాయకత్వానికి బాధ్యతలు అప్పగిస్తేనే వచ్చే ఎన్నికలలో మండలంలో మెజార్టీ సాధ్యమనే అభిప్రాయాం కార్యకర్తలు వెలిబుచ్చుతున్నారు.

## ఆనందోత్సాహాలతో బెల్లంపల్లిలో గణేష్ నిమజ్జనోత్సవం



బెల్లంపల్లి సెప్టెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ముగించుకుని గణేష్ నిమజ్జనోత్సవం వానికి అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్న గణేష్ మండల నిర్వాహకులు. బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డుల్లో దాదాపు 400కు పైగా చిన్న, పెద్ద, గణేష్ విగ్రహాలను స్థానిక పోచమ్మ చెరువులో నిమజ్జనం చేయడానికి మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా క్రేన్లను ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఈతగాళ్లను, వైద్య సిబ్బందిని ఫైర్ సిబ్బంది అందుబాటులో ఉంచారు. ఆదివారం మధ్యాహ్నం నుండి మొదలైన నిమజ్జనోత్సవం కార్యక్రమం రాత్రి 11 గంటల వరకు కొనసాగుతూనే ఉంది నిమజ్జనోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసు అధికారులు ఏసిపి రెహ్మాన్ ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించారు, స్థానిక సింగరేణి మరియు మునిసిపాలిటీ వారు సంయుక్తంగా విద్యుత్ దీపాల అలంకరణ రోడ్ల మరమ్మతులు పూర్తి చేసి ఈ గణేష్ నిమజ్జనోత్సవాలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు దారి వెంట ఉచిత మంచినీటి సౌకర్యం మరియు గణేష్ ప్రసాదాలను అందించారు. బెల్లంపల్లి పట్టణంలో పలు బస్తీలలో ఏర్పాటు చేసిన భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే వరకు పోలీసులు, మున్సిపల్, వైద్య, అగ్నిమాపక, సిబ్బంది చివరి వరకు ఉండి నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరిగేలా చూశారు. గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రశాంతంగా నిమజ్జనోత్సవం జరుపుకున్న భక్తులందరికీ స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా శ్రీధర్, వైస్ చైర్మన్ సుదర్శన్, పలువురు కౌన్సిలర్లు, మార్వాడి యువమంచ్, హిందూ సమాజ్ కార్యకర్తలు, గణేష్ నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు.

## బడంగ్ పేట్ లడ్డు ను కైవసం చేసుకున్న సురేందర్ రెడ్డి



బాలాపూర్: సెప్టెంబర్19, ప్రజాపాలన ప్రతినిధి : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లో బడంగ్ పేట్ గ్రామంలో వీరాంజనేయ భక్త ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుని శోభ యాత్ర కు బయలుదేరిన సందర్భం లో లడ్డు వేలం పాట ను నిర్వహించారు. గతంలో చిత్రం శ్రీనివాస్ లడ్డు ను కైవసం చేసుకున్నారు. ఆ డబ్బులు ఇప్పుడు వీరాంజనేయ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు అధ్యక్షులకు అందజేశారు. ఈ ఏడాది ఎస్ ఎస్ ఆర్ డెవలపర్స్ స్వాతి సురేందర్ రెడ్డి 10 లక్షల 50 వేలకు లడ్డు ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంలో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ....యావత్ తెలంగాణ ప్రజలందరికీ కరోనా మహమ్మారి వైదొలగాలని పూర్తిగా నివారణ కావాలని ఆ గణనాథుని వేడుకుంటున్నాం అని అన్నారు. నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న విగ్నేశ్వరుని లడ్డు శ్రీ వీరాంజనేయ భక్త కమిటీ సభ్యులు వేలం పాటలో పాల్గొని కైవసం చేసుకున్నందన సంతోషంగా ఆనందంగా ఉందని అదే విధంగా నా కుటుంబ సభ్యులందరూ సంతోషించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయ భక్త ఉత్సవ కమిటీ సభ్యులందరు, లోకనాథ, బడంగ్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, ఎస్సీ మోర్ అధ్యక్షులు పి. సంతోష్ కుమార్, బల్వంత్, వెంకట్ రెడ్డి, కర్రీ కిష్టన్న, చిత్రం శ్రీనివాస్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి చిలుకానగర్ శాఖ కన్వీనర్ కంచర్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో గణనాథులకు ఘనస్వాగతం




మేడిపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి చిల్కానగర్ శాఖ కన్వీనర్ కంచర్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు ముఖ్య అతిథులుగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, మేడ్చల్ జిల్లా శాఖ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు హరీశ్ రెడ్డి, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ సభ్యులు నాయిని బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు నాయకులు శామీర్ పేట్ ధర్మారెడ్డి, సుమన్ శర్మ , దేవసాని బాలచందర్, ప్రవేశ సింగ్ , సతీష్ కుమార్, ఉప్పల్ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి అసెంబ్లీ కన్వీనర్ రేవల్లి రాజు, ఏ రాజేష్, చిల్కానగర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు,ఉత్సవ సమితి అసెంబ్లీ కో కన్వీనర్ గోనె శ్రీకాంత్ , కొండల్ రావు, ప్రదీప్ కుమార్, రామరాజు యాదవ్, సతీష్ కుమార్, సతీష్, వేణుగోపాలరెడ్డి, సంఘి స్వామియాదవ్, దత్త సాయి' యాదగిరి, మల్లేష్, అల్లు అరవింద్ రెడ్డి కిశోర్' శ్రీనివాస్, శ్రీధర్, వినయ్, ఓబులేష్ , అశోక్ లింగాయత్ తదితరులు వినాయక నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు.

## ఓసి సామాజికవర్గానికి దక్కనున్న బోనకల్ టిఆర్ఎస్ మండల అధ్యక్ష పదవి



బోనకల్ ప్రజా పాలన ప్రతినిధి 19వ తేదీ:టిఆర్ఎస్ పార్టీ మండలాల వారీగా మండల అధ్యక్ష పదవి మరియు ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నిక చేస్తున్న సమయం ఆసన్నమైంది. బోనకల్ మండలంలో ఆశావాహులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మాత్రం ఓసి సామాజిక వర్గానికే అధ్యక్ష పదవిని మరియు బీసీ సామాజికవర్గానికి మండల ప్రధాన కార్యదర్శి పదవిని కేటాయిస్తున్నట్లు సమాచారం. రాబోయే కాలం కీలకం కావడంతో టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పదవుల కేటాయింపును ఆచితూచి వ్యవహరిస్తోంది. ఓసి సామాజిక వర్గంలో ప్రధానంగా బోనకల్, రావినూతల, తుటికుంట్ల, కలకోట, రాపల్లి గ్రామాల నుండి ఓసి సామాజిక వర్గ నాయకులు పోటీలో ఉన్నారు. వీరిలో ఎవరికి బోనకల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందో అని బోనకల్ మండల పార్టీ శ్రేణులు తీవ్ర చర్చ నడుస్తోంది. మరో రెండు రోజుల్లో అధ్యక్షపదవి పేరును పార్టీ అధిష్టానం ప్రకటించబోతున్నట్లు మండల అధ్యక్ష పదవి కోసం ఆశావాహులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.



## గణనాథులకు స్వాగత కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మద్ది యుగేంధర్ రెడ్డి

మేడిపల్లి, సెప్టెంబర్19 (ప్రజాపాలన ప్రతినిధి) :గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని రామంతాపూర్లో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఏర్పాటు చేసిన గణనాథులకు స్వాగత కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగేంధర్ రెడ్డి పాల్గొని గణనాథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ యుగేంధర్ రెడ్డిని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాండు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులకు స్వాగతం పలుకుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హనుమంతరావు



మేడిపల్లి, సెప్టెంబర్19 (ప్రజాపాలన ప్రతినిధి) :గణేష్ నిమజ్జనం పురస్కరించుకొని రామంతాపూర్ విశాల్ మార్ట్ వద్ద భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు, బీజేపీ సీనియర్ నాయకులు తిండేరు హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథులకు స్వాగత కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని గణనాథులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు శ్రీనివాస్, రామంతపూర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తాక్ ,హబ్సిగూడ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బి. వి. చారి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గాయం శ్రీధర్ రెడ్డి ,రేపాక కుమారస్వామి ,నాయకులు సూరం శంకర్ ,గణేష్, వెంకట సాయి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు త్రుటిలో తప్పిన ప్రమాదం - అందరు సురక్షితం



జగిత్యాల, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): చింత కుంట చెరువులో గణేష్ నిమర్జనం చేసే సమయములో తెప్ప అదుపుతప్పి చెరువులో మునిగిపొగ జగిత్యాల మున్సిపల్ చైర్మన్ బోగ శ్రావణి పడిపోగా వెంటనె స్పందించి గంగపుత్ర సోదరులు ఒడ్డుకు తీసుకొనివచ్చినారు.

## ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి...

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా చర్యలు తీసుకున్నారని డీజీపీ మహేందర్ రెడ్డి వెల్లడించారు. డీజీపీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ ద్వారా సీసీటీవీ కెమెరాలను అనుసంధానం చేసి వాటి ద్వారా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల మంది పోలీసులను నిమజ్జనం కోసం ఏర్పాటు చేసినట్లుగా వెల్లడించారు. అలాగే, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు అందరి సహాయ సహకారాలతో.. పూర్తి స్థాయిలో కొత్త టెక్నాలజీని ఉపయోగించి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లుగా డీజీపీ చెప్పారు.

వచ్చే ఏడాది నుంచి మహా గణపతి శోభాయాత్ర లేనట్లే..

ఖైరతాబాద్ వినాయక విగ్రహాన్ని మండపంలోనే నిమజ్జనం చేయాలని భాగ్య నగర్ ఉత్సవ కమిటీ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది నుంచి ఈ విధానాన్ని అమలు చేయాలని కమిటీ భావిస్తోంది. వచ్చే ఏడాది నుండి పూర్తిగా మట్టి వినాయకుడినే తయారు చేయించాలని కూడా కమిటీ నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది 70 అడుగుల మట్టి గణపతిని తయారు చేయాలని.. విగ్రహాన్ని అదే స్థానంలో నీటిని వేగంతో చిమ్ముతూ అక్కడికక్కడే నిమజ్జనం చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ హైకోర్టు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయొద్దని ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి ఈ ఒక్కసారికి అనుమతులు తెచ్చుకుంది.

## జూరాలకు స్వల్ప ఇన్‌ఫ్లో

ధరూరు: ప్రియదర్శిని జూరాల జలాశయానికి ఎగువ జలాశయాల నుంచి స్వల్పంగా ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఆదివారం 63,396 క్యూసెక్కుల నీరు వచ్చి చేరడంతో మూడు గేట్లను ఎత్తి నీటి విడుదల కొనసాగించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 318.340 మీటర్లలో 9.296 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జూరాల అధికారులు తెలిపారు. జలవిద్యుత్ కేంద్రం వద్ద 35,959 క్యూసెక్కులతో రెండు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నారు. ఎడమ కాల్వకు 820 క్యూసెక్కులు, కుడి కాల్వకు 672 క్యూసెక్కులు, సమాంతర కాల్వకు 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తంగా 60,605 క్యూసెక్కులు నీరు ఔట్‌ఫ్లోగా నమోదవుతోంది.

# మల్లాపూర్ మండల టి.ఆర్.యస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

మల్లాపూర్, సెప్టెంబర్ 19 ( ప్రజాపాలన ప్రతినిధి ):తెరాస కార్యకర్తలు పార్టీకి పట్టు కొమ్మలు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత నాది అని కోరుట్ల స్థానిక నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. మల్లాపూర్ మండల తెలంగాణా రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం మల్లాపూర్ మండల కేంద్రంలోని కె. ఎం. ఆర్ గార్డెన్ లో స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అధ్యక్షతన మండల తెరాస నేతలు సమావేశాన్ని నిర్వహించారు. మండల స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశనికి వందలాదిగా విచ్చేసిన కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు, ముఖ్య నాయకులకు, అభినందనలు తెలుపుతూ,మన పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీని కాపాడాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలదేనని, ప్రతి పక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలను పార్టీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని,



సంక్షోభంలోను సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, దేశంలో ఎక్కడా లేని విదంగా రైతు బంధు, దళిత బంధు, రైతు భిమా మరియ ఆసరా పింఛన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెరాస ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో తెరాస గ్రామ స్థాయి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గా నియమించి, మండల అధ్యక్షులుగా తోట శ్రీనివాస్ ను ప్రధానకార్యదర్శిగా దేవర సురేష్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, వైస్ ఎంపీపీ గౌరి నాగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కదుర్క నర్సయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోమ్మల జీవన్ రెడ్డి, ఎంపిటిసి ఆకుతోట రాజేష్, ఏనుగు రాంరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు నత్తి నర్సయ్య, క్యాతం జీవన్ రెడ్డి, శరత్ గౌడ్, మ్యాకల సతీష్ మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తెరాస పార్టీ కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

జగిత్యాల, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ ఎమ్మెల్యే క్వార్టర్ లో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నిర్వహించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు యాదవులకు, గొల్ల కురుమ సోదరుల అభివృద్ధి కి చేపట్టిన పథకం గొర్ల పంపిణీ పథకం అన్నారు. గొర్ల ధరలు పెరిగినందున ప్రభుత్వం ఒక్కో యూనిట్ దరని 1,25,000 నుండి 1,75,000 వేల వరకు పెంచిందని డిడి లు కట్టిన వారు యూనిట్ కి 12,500 అదనంగా వారం రోజుల్లో చెల్లించాలని అన్నారు. జిల్లా లో 2031 డిడి లు పెండింగ్ లో ఉండగా జిల్లాలో 322 మంది యూనిట్ కి అయ్యే అదనపు మొత్తం చెల్లించారని, నియోజకవర్గంలో 57 మంది మాత్రమే అదనపు మొత్తం చెల్లించారని నియోజకవర్గంలో 497 మందివి ఇంకా పెండింగ్ లో ఉన్నాయని అధికారులు తెలపగా మంత్రి వర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ తో ఎమ్మెల్యే మాట్లాడగా వారం రోజుల్లో ఈ ప్రక్రియ ప్రారంభిస్తామని మంత్రి తెలిపారని పెండింగ్ లో ఉన్న మొత్తాన్ని వారం రోజుల్లోగా చెల్లించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డివి హెచ్ఓ శ్రీదర్, అధికారులు శ్రీనివాస్, నరేష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సునీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వాక్సిన్ ప్రారంభించిన ఎంపీపీ



సారంగాపూర్, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి):సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామంలో కోవిడ్ వాక్సిన్ ఎంపీపీ కోల జమునశ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శశికుమార్ రెడ్డి అంగన్వాడీ టీచర్స్ అశ వర్కర్లు కార్యదర్శులు సంతొష్ శ్రీనివాస్ ఏఎన్ఏంలు ఇంద్ర అరుణ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వాక్సిన్ వేసుకోవాలి...



బీరుపూర్, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కండ్లపల్లి గ్రామంలో వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్వతం రమేష్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ ఏఎన్ఎం జయమ్మ ఆశవార్కర్ సంజీవరాణి అంగన్వాడీ టీచర్ శ్రీలత మరియు గ్రామ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగడి హనుమాన్ మందిర్ లడ్డూ వేలం పాట 81 వేలు



వికారాబాద్ బ్యూరో 19 సెప్టెంబర్ ప్రజాపాలన : కొత్తగడి శ్రీ హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడు పది రోజుల పాటు నిత్యపూజలు అందుకున్నాడు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని కొత్తగడిలో శ్రీ హనుమాన్ యువజన సంఘం వినాయక లడ్డూను ఎర్రవల్లి శ్రీశైలం 81 వేల రూపాయలకు వేలం పాట ద్వారా దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఎర్రవల్లి శ్రీశైలం మాట్లాడుతూ..గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని వేలంపాటతో పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. లడ్డూ ప్రసాదం పొందడంతో ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ చింతలబొగుడ రాజమల్లయ్య మాట్లాడుతూ..వినాయక చవితి నుండి నేటి వరకు అనునిత్యం పూజలు అందుకున్న గణనాథున్ని నేడు నిమజ్జనం చేయనున్నామని పేర్కొన్నారు. నిమజ్జనం కంటే ముందు రోజు మహాన్నదానం ( శనివారం ) నిర్వహించామని ఉద్ఘాటించారు. శ్రీ హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిత్యాన్న ప్రసాదం భక్తులకు అందించడం గర్వకారణమని కొనియాడారు. చేవెళ్ళ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీమంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్, రాఘవన్ నాయక్, కొత్తగడి పిఏసిఎస్ చైర్మన్ కె.కె.నర్సిములు, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కె.ఈశ్వర్, యూత్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఊరడి మల్లేశం ముదిరాజ్, సభ్యులు భీమయ్య, శేఖర్, నాగేష్, రాజు, మురారి, జగదీశ్, లక్ష్మణ్, యువజన సంఘం సభ్యులు, కొత్తగడి గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాల్లో కూడా దళిత బంధు అమలుచేయాలి: భట్టి విక్రమార్క



మధిర, సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి:పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపికైన చింతకాని మండలంలో అన్ని దళిత కటుంబాలకు, అందరికీ పార్టీలతో సంబంధం లేకుండా ఇవ్వాల్సిందే. దళితబంధు పథకంపై అవగాహన లేని కొందరు నాయకులు దళితబంధు కొద్దిమందికే ఇస్తాం... ఫలానా పార్టీలో చేరతాం.. మా పార్టీ కండువాలు కప్పుకుంటేనే ఇస్తాం అనే మాట అంటున్నట్లు నాకు తెలిసింది. ఇది ఏ మాత్రం కరెక్ట్ కాదు. ఎవరైనా మధ్యవర్తులు వచ్చి మీకు దళితబంధు ఇప్పిస్తాం అని మాట్లాడినా, మా పార్టీలోకి వస్తే ఇస్తాం అని ఎవరైనా చెప్పినా, నాలుగు డబ్బులు ఇస్తే ఇప్పిస్తాం అని చెప్పేద ళారుల మాటలు ఎటువంటి పరిస్థితుల్లో నమ్మవద్దు. మా దగ్గర ప్రతి ఊరు లెక్క ఉంది. ఎన్ని కుటుంబాలు ఉన్నాయి.. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి.. కొత్తగా ఎంతమంది రేషన్ కార్డుకోసం దరఖాస్తు చేసుకున్నారన్న రికార్డు ఉంది. రేషన్ కార్డు లేకపోయినా.. పెళ్లిళ్లు అయివుంటే వారికి దళితబంధు వర్తింపజేయాలి. ఇక్కడకూడా దళారులు రేషన్ కార్డులు ఇప్పిస్తా.. మా పార్టీలోకి వస్తేనే రేషన్ కార్డులు వస్తాయిన అంటేన్నట్లు తెలిసింది. రేషన్ కార్డు ఉంటేనే దళితబంధు వస్తుందని చెప్పే మాయమాటలు ఎవరూ నమ్మకండి. అందరికీ దళితబంధు వస్తుంది.. దళితతులో పాటు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఇతర కులాల్లోని వారికి ఇదే విధంగా ప్రభుత్వం ఆదుకోవాలిని డిమాండ్ చేస్తున్నాం.. బడ్జెట్ లో కూడా దళితబంధుకు సంబంధించిన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం..ఈ కార్యక్రమంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ



మధిర సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మధిర పట్టణ శ్రీ ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు జిల్లా ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు ముఖ్య అతిథి శ్రీ సిద్ధంశెట్టి శ్రీకాంత్ గారి సమక్షంలో నిరుపేద ఆర్య వైశ్య సోదర, సోదరీమణులకు జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శ్రీ ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహరావు కళ్యాణ మండపం అధ్యక్షులు శ్రీ కురువెళ్ళ వెంకట పురుషోత్తం కృష్ణ , శ్రీ ఇరుకుళ్ళ రాధాకృష్ణ మూర్తి చేతుల మీదుగా నిరుపేద ఆర్యవైశ్యులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసికార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన దాతలు శ్రీమతి దోసపాటి కళ్యాణి హెచ్.పీ గ్యాస్ డీలర్, శ్రీ చెడే శ్రీనివాసరావు టీచర్, శ్రీ మాధవరపు నాగేశ్వరావు రిటైర్డ్ ఎండివోశ్రీ మహంకాళి శ్రీనివాసరావు శివాని గోల్డ్ షాప్స్రీ కోనా ధని కుమార్ 15 వ వార్డు కౌన్సిలర్, శ్రీ మహంకాళి వెంకట శ్రీనివాస రావు (కిరానా), శ్రీ కోన జగదీష్ , శ్రీరంగా శ్రీనివాస రావు ,శ్రీ మహంకాళి తిలక్, కీ"లు శ్రీవేముల శ్రీనివాస రావు (జ్ఞాపకార్థం) వారి కుమారుడు బాలు, శ్రీ కేతేపల్లి కృష్ణగారు, శ్రీ కోనా నరసింహారావు (సైకిల్ షాప్), శ్రీ మిట్టపల్లి పుల్లారావు (రిటైర్డ్ లెక్చరర్) , శ్రీ తూములూరి నారాయణ ఆర్థికంగా వితరణ చేసినారు.ఈ కార్యక్రమంలో మధిర ఆర్య వైశ్య సంక్షేమ సంఘం సభ్యుడు,నిరంతర సేవాతత్పరుడు, మధిర సేవా సమితి అధ్యక్షుడు శ్రీ పల్లపోతు ప్రసాద రావు గారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మిరియాల కాశీ విశ్వేశ్వర రావు, యర్రా లక్ష్మణ్, చారు గుండ్ల లక్ష్మీ నరసింహ మూర్తి,చల్లా సత్యనారాయణ , వందనపు శ్రీనివాసరావు , శ్రీ కేతేపల్లి సతీష్ , మరియు జిల్లా ఆర్యవైశ్య సంక్షేమ సంఘం న్యాయ సలహాదారులు వి వి శ్రీ సుబ్బారావు , ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కొల్ల రామారావు , టీజీ ఏ వి సి ఎస్ ఎస్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ మృత్యుంజయరావు , మహిళ పోరాట యోధురాలు శ్రీమతి సముద్రాల రాజేశ్వరి , ఓంకార్ , ధనుంజయ రావు , శ్రీ కోదుమూరు నాగేశ్వరావు గార్లు పాల్గొని జయప్రదం చేసినారు.

## వ్యాక్సినేషన్ పక్రియ పరిశీలన



బోనకల్: సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి:బోనకల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కరోనా ను సమిష్టిగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేషనల్ హెల్త్ వాలంటీర్స్ క్యాంపెయిన్ లో భాగంగా హెల్త్ క్యాంపెయిన్ కన్వీనర్ దొంతు జ్వాలా నరసింహ, కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాక్సినేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించి ఉన్నత ప్రమాణాలు మరియు మార్గదర్శకాలను సూచించారు. ఇదే సందర్భంలో భారత ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా నిర్వహించిన మెగా వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా సుమారు 2 కోట్ల వ్యాక్సిన్ ఒకేరోజు వేసి రికార్డ్ సృష్టించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సీనియర్ నాయకులు గుడిమళ్ళ పాపారావు, ఎన్ఆర్ఐ బీజేపీ యువనేత బీపీ నాయక్,మండల అధ్యక్షులు అప్పారావు,మండల కార్యదర్శి గంగుల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, మండల యువ మోర్చా అధ్యక్షుడు పరుశురాం, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు జంపాల రవి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్లో గణనాథులకు స్వాగత కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

మేడిపల్లి, సెప్టెంబర్19 (ప్రజాపాలన ప్రతినిధి) గణేష్ నిమజ్జనం పురస్కరించుకుని ఉప్పల్ రింగ్ రోడ్లో ఉప్పల్ గణేష్ ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ గణేష్ కమిటీ ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన స్వాగత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని గణనాథులకు స్వాగత పలికారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఏమండ్ల రామ్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆన్య బాలకృష్ణ టీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గాయం శ్రీధర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కళా జాత



మధిర, సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార మరియు పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో దెందుకూరు పిహెచ్సి డాక్టర్ పర్యవేక్షణలో నలగాటి సుధాకర్ రావు తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం దెందుకూరు ఎస్సీ కాలనీ లో డెంగ్యూ ,చికెన్ గున్యా పై అవగాహన కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కళాకారులు చక్కటి కళాజాత ద్వారా వివరించారు. పాటలు, మిమిక్రీ ,మ్యాజిక్ ద్వారా అవగాహన కల్పించారు .జ్వరం వస్తే నిర్లక్ష్యంగా ఉ ండకూడదని దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలని వారు సూచించారు. ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని టైర్లు, కొబ్బరి బోండాలు, పాత గాబులు మొదలగు వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారు కోరారు ఈ కళాజాత కార్యక్రమంలో టీమ్ లీడర్ %చీ%. సుధాకర్ రావు కాలువ కట్ట జాన్, కోండ్రు హుస్సేన్ రాయబారపు రవి, గోవింద గురవయ్య, మాచర్ల కృష్ణ, కట్ల అపూర్వ ,హెల్త్ సూపర్వైజర్ లంకా కొండయ్య, గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి గారు పాల్గొన్నారు.

## చేకూరి కాశయ్య విగ్రహ,పుస్తకావిష్కరణ



మధిర సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి:నేడు ఖమ్మం స్వర్ణభారతి కల్యాణ మండపంలో జరిగిన స్వర్గీయ చేకూరి కాశయ్య విగ్రహ,పుస్తకావిష్కరణ మరియు సంస్కరణ సభలో మాట్లడుతున్న డాక్టర్ వాసిరెడ్డి రామనాథం చేకూరి కాశయ్యవివిధ హొదాలలో పనిచేసి ప్రజలకు బహుముఖ సేవలు అందించారని ఎత్తుపల్లాలను అధికమించి తనదయిన శైలిలో రాజకీయ చతురతను ప్రదర్శించి రాజకీయ దిగ్గజంగా మారారని అన్నారు నీతి నిజాయితీతో క్రమశిక్షణతో సేవతత్పరతో అక్రమ సంపాదనకు దూరంగావుండి రాజకీయ నాయకులకు ఆదర్శంగా స్ఫూర్తి దాయకంగా ఉండే విధంగా ప్రజలకు సేవాలందించి %ఒష్ఠ్ఫ్ అం ంఖుఝఖుష్ఠ్ర% అని అనిపించుకున్నారని రామనాథం తెలియ జేశారు



ప్రజాపాలన


సంపాదకీయం

సోమవారం 20, సెప్టెంబరు 2021

# సాధికారతకు నిలువెత్తు రూపం

ఒకటిన్నర దశాబ్దంపైగా జర్మనీ చాన్స్‌లర్‌గా ఉన్న ఏంజెలా మెర్కెల్ ఈనెలలో పదవీ విరమణ చేయనున్నారు. తన వాస్తవికమైన, ఏకీకరణ రాజకీయాల కారణంగా ప్రపంచ నేతల్లో ఒకరిగా పేరుపొందారు. దేశ అత్యున్నత పదవిని అలంకరించిన మొదటి మహిళా చాన్స్‌లర్‌గా, తొలి తూర్పు జర్మనీ వ్యక్తిగా చరిత్రలో నిలిచి ఉంటారు. సాధికారతకు ఆమె నిలువెత్తు రూపం. ఆమె వ్యక్తిత్వం, రాజకీయాలు, ఆమె కనిపించే తీరు ఈ సాధికారతకు ప్రతిబింబమై నిలిచాయి. వ్యక్తిత్వపరంగా ఎలాంటి ఆకర్షణా లేని ఒక మహిళ ప్రతీ ఒక్క ప్రతిపక్ష పార్టీని తోసిరాజని, ఎన్నిక తర్వాత ఎన్నికలో ఓటర్ల విశ్వాసాన్ని పొందుతూ రావడం అరుదైన విషయం. మెర్కెల్ హయాంలో భారత్‌కి జర్మనీ మద్దతు గణనీయంగా పెరుగుతూ వచ్చింది. జర్మనీ నాయకత్వం భవిష్యత్తులో ఎలా రూపుదిద్దుకోనుందని మన దేశం నిశితంగా పరిశీలిస్తోంది. పాశ్చాత్య ప్రపంచంలో సుదీర్ఘకాలం కొనసాగిన రాజకీయ నేతల్లో ఒకరైన ఏంజెలా మెర్కెల్ ఈ నెలలో పదవీ విరమణ చేయనున్నారు. అత్యంత ప్రజాదరణ పొందిన ఈ మహిళా చాన్స్‌లర్ 21వ శతాబ్ది జర్మన్ రాజకీయాల్లో నిర్వహించిన పాత్రను రెండు దశలుగా విభజించాలి. 67 సంవత్సరాల వయసున్న మెర్కెల్ దేశ అత్యున్నత పదవిని అలంకరించిన మొదటి మహిళా చాన్స్‌లర్‌గా, తొలి తూర్పు జర్మనీ వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారు. తన రాజకీయ గురువు హెల్మెట్ కోల్ తర్వాత ఆధునిక యుగంలో సుదీర్ఘ కాలం జర్మనీ అధినేతగా పనిచేసిన రెండో వ్యక్తి ఈమే. ఒక మహిళా నేతగా, సైంటిస్టుగా, సాధారణ గృహిణిగా మెర్కెల్‌ని వర్ణిస్తూ ఇదివరకే ఎన్నో పుస్తకాలు, డాక్యుమెంటరీలు వచ్చాయి. డజన్లకొద్దీ వ్యాసాలు రాశారు. కానీ జర్మనీకి చెందిన అత్యంత ప్రభావిత చాన్స్‌లర్‌గా ఆమె నాయకత్వం గురించి ఎవరూ సరిగా వర్ణించలేకపోయారు. ఆమె సమకాలీన నేతలు బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జి డబ్ల్యుబుష్ క్రియాశీలక రాజకీయాలనుంచి తప్పుకున్నారు. ఆమె సమకాలిక నేతల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక్కరే ఇప్పటికీ రాజకీయాల్లో కొనసాగుతున్నారు. మెర్కెల్ శక్తియుక్తులు అసామాన్యం. సంక్లిష్టమైన పరిస్థితుల్లో ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, ఆమె నాయకత్వ నైపుణ్యాలను జర్మనీ ఇక చూడలేదు. అనేక ప్రాంతాల నుంచి అనేక కారణాలతో వస్తున్న వలస ప్రజలను ఆహ్వానిస్తూ జర్మనీ సరిహద్దులను తెరిచిన సాహస నాయకత్వం ఆమెది. అంతేకాకుండా 2000 సంవత్సరంలో ముంచుకొచ్చిన ఆర్థిక మాంద్యం నుంచి యూరోపియన్ యూనియన్‌ని బయటపడేయడంలో మెర్కెల్ నిర్ణయాత్మక ప్రభావం వేశారు. అంతర్జాతీయ సంబంధాలను, భౌగోళిక వ్యూహాత్మక, రాజకీయాలను అర్థం చేసుకోవడంలో ఆమె ప్రతిభ ప్రశంసనీయం. అయితే అతి సంక్లిష్టమైన అంతర్జాతీయ సంక్షోభాల పొడవునా ఆమె పాటించిన వాస్తవికవాద ఆచరణ ఆమెను ఆధునిక జర్మనీ రాజకీయాల్లో సమున్నతంగా నిలబెట్టింది. జర్మన్లు తొందరపాటు స్వభావం కలిగినవారు. కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కోవడంలో జర్మనీని నాయకురాలిగా ప్రపంచం చూస్తుండగా, జర్మన్లు మాత్రం తమ నాయకత్వంపై అనుమానాలు పెట్టుకున్నారు. కానీ భారత్ వంటి దేశాల్లో పరిస్థితులు ఎంతగా దిగజారిపోయాయో చూసిన తర్వాత మెర్కెల్ నేతృత్వంలోని జర్మనీ పరిస్థితి మరీ అంత తీసికట్టుగా లేదని జర్మన్లు అభిప్రాయానికొచ్చారు. జర్మన్లు తమ నేతను ఎలా చూస్తారు అనేందుకు ఇది ఒక ఉదాహరణ కూడా. గత 16 సంవత్సరాలలో మెర్కెల్ జనామోద రేటింగులు ప్రారంభంలో విమర్శలకు దారితీశాయి. కానీ ఈరోజు జర్మనీ ప్రజలు మెర్కెల్‌కి దన్నుగా ఉన్నారు. ఇప్పుడామె అయిదోసారి చాన్స్‌లర్ పదవికి పోటీ చేసినా జర్మన్లు ఆమెనే గెలిపిస్తారంటే సందేహమే లేదు. గత సంవత్సరం కూడా ఆమెను 57 శాతం రేటింగుతో జర్మన్లు ఆమోదించడమే దీనికి తార్కాణం. స్వదేశంలోనే కాదు, యూరోపియన్ పౌరులు సైతం మెర్కెల్ పట్ల విశేషాదరణ చూపారు. విదేశీ సంబంధాలపై యూరోపియన్ కౌన్సిల్ నిర్వహించిన సర్వే ప్రకారం, ఈయూ అధ్యక్షుడు కావడానికి మెర్కెల్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్‌లలో ఎవరికి అవకాశం ఉంది అనే ప్రశ్నకుగాను మెర్కెల్‌కే ఎక్కువమంది ఓటేశారు. ఈయూ సభ్యదేశాల్లో ఆమెకు 52 నుంచి 58 శాతం ఆమోదం లభించగా మెక్రాన్‌కి కేవలం 6 నుంచి 11 శాతం మాత్రమే ఆమోదం లభించడం గమనార్హం. అమెరికా ఫస్ట్ అనే ట్రంప్ పాలనా విధానాలకు వ్యతిరేకంగా నిలబడిన మెర్కెల్ ప్రపంచ నాయకుల ప్రశంసలందుకున్నారు. అలాగే సమీకృత అభివృద్ధికి, బహుళ సంస్కృతికి ఆమె నిర్వచనంగా నిలి చారు. అత్యంత మితవాద పక్షమైన ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ పార్టీ పార్లమెంటులో మొట్టమొదటిసారిగా ప్రాతినిధ్యం లభించిన వాతావరణంలోనూ ఆమె తన విధానాలను కొనసాగించారు. ప్రపంచక్రమాన్ని సమతుల్యం చేయడం వైపుగా ప్రపంచ నాయకత్వం స్పందించడానికి ఆమె ఒక కాంతిరేఖలా మారారు. ఒక మత బోధకుడి కుమార్తెగా సిగ్గును అలంకారంగా చేసుకున్న మెర్కెల్ ఆధునిక యూరప్ సాధికారికమైన నేతల్లో ఒకరుగా వెలుగొందారు. తన సొంత క్రిస్టియన్ డెమోక్రాటిక్ యూనియన్ పార్టీ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ ఆమె తన పంథానుంచి వెనుదిరగలేదు. కొంతమంది జర్మన్లు ఆమెను నిరాసక్తత కలిగిన మహిళగా పిలిచారు. జర్మనీలోని ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ఆమెకు వ్యతిరేకంగా జనాకర్షక నేతను ఎందుకు నిలబెట్టలేదని కొందరు ప్రశ్నిం చారు. కానీ జర్మనీలో గణనీయ సంఖ్యలో ప్రజలు ఆమెను విశ్వసిం చారు. ఎందుకంటే జర్మన్లకు ఒకరకమైన భద్రతను ఆమె కలిగించారు. ఆమెకు సరిసమాన స్థాయిలో నిలిచే నేతలు ఎవరూ లేరని ఒక తరం ఓటర్లు భావించారు. ఈ జర్మనీ మాత.. సామాజిక, రాజకీయ ప్రభావాలతో పనిచేసే మీడియాను తనకు అనుకూలంగా మార్చుకుని సామరస్యత సాధించారు. సాధికారతకు నిలువెత్తు రూపమై ఆమె నిలి చారు. ఆమె వ్యక్తిత్వం, రాజకీయాలు, ఆమె కనిపించే తీరు ఈ సాధికారతకు ప్రతిబింబమై నిలిచాయి. చివరకు ఆమె వేషధారణ, ఫ్యాషన్ కూడా స్థిరంగా కొనసాగుతూ వచ్చింది. వ్యక్తిత్వపరంగా ఎలాంటి ఆకర్షణా లేని ఒక మహిళ ప్రతీ ఒక్క ప్రతిపక్ష పార్టీని తోసిరాజని, ఎన్నిక తర్వాత ఎన్నికలో ఓటర్ల విశ్వాసాన్ని పొందుతూ రావడం అరుదైన విషయం. ఒక దశలో హెల్మెట్ కొల్ 'చిన్నమ్మాయి'గా ఈసడింపునకు గురైన మెర్కెల్ ప్రపంచంలోనే అత్యంత ప్రభావిత నేతల్లో ఒకరుగా ప్రసిద్ధి చెందారు. మెర్కెల్ అనంతరం ఇండో-జర్మన్ సంబంధాలు భారత ప్రధాని నరేంద్రమోదీ, జర్మనీ చాన్స్‌లర్ మధ్య మిత్రుత్వం గురించి ఇప్పటికే చాలా చెబుతూ వచ్చారు. భారత్‌కి సంబంధించినంత వరకు ఆరవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయిన జర్మనీ నాయకత్వం భవిష్యత్తులో ఎలా రూపుదిద్దుకోనుందని మన దేశం నిశి తంగా పరిశీలిస్తోంది. మెర్కెల్ హయాంలో భారత్‌కి జర్మనీ మద్దతు గణనీయంగా పెరుగుతూ వచ్చింది. అంతేకాకుండా సాంకేతిక, సహకార పథకాల్లో భారత్‌కి సహాయం చేస్తున్న అగ్రదేశాల్లో జపాన్‌తోపాటు జర్మనీ కూడా చేరిపోయింది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం కోసం జర్మనీ మద్దతును భారత్ పొందగలి గింది. ఆసియా ప్రాంతంలో సమీకరణల రీత్యా భారత్‌కు ఇక ముందు కూడా జర్మనీ మద్దతు కొనసాగించవచ్చు. ఆసియా ప్రాంతంలో చైనా ఆధిపత్యాన్ని, దాని దూకుడు ఆర్థిక విధానాలను మెర్కెల్ అదుపు చేయలేకపోయింది. తాజాగా జర్మనీ విడుదల చేసిన ఇండో%--%పసిఫిక్ విధాన పత్రం సరైన దిశలోనే ఉన్నప్పటికీ, భవిష్యత్తులో ఏం జరుగుతుందనేది ఊహాజనితంగానే ఉంటుంది. యూరోపియన్%--%భారత్ మధ్య ఎఫ్‌టీఏ చర్చలు దశాబ్ద కాలంగా అసంపూర్తిగా సాగుతున్నాయి. భారత్, జర్మనీలు తమ మధ్య 70 ఏళ్లపాటు సాగుతున్న దౌత్య సంబంధాలకు ఇటీవలే వేడుక చేసుకున్నాయి కానీ ఇరుదేశాల మధ్య లోతైన సంబంధాలు ఇంకా ఏర్పడలేదు. భారత్‌తో కుదుర్చుకున్న పి.75%--%1 సబ్‌మెరైన్ ప్రోగ్రాం నుంచి బయటకు వచ్చింది. దీంతో జర్మనీ రక్షణరంగ కంపెనీలు దాదాపుగా భారత్‌లో లేకుండాపోయాయి. సెప్టెంబర్ 26న జర్మనీ తన తదుపరి నేతను ఎంపిక చేసుకోవడానికి సిద్ధపడుతోంది. తనకు ఎంతో అవసరమైన విరామానికి సిద్ధమవుతున్నట్లు ఎంజెలా మెర్కెల్ ఇప్పటికే స్పష్టంచేసి ఉన్నారు. దీంతో, ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన మహిళా నేత బెర్లిన్‌లో తన నివాసానికి సమీపంలోని సూపర్ మార్కెట్‌లో సరుకులు కొనుగోలు చేస్తూ కనిపించవచ్చు.

# బొమ్మల్లా మారుతున్న బిజెపి ముఖ్యమంత్రులు



మేడిపండు చందంగా మారిన బిజెపి అభద్రత దీనికి మూల కారణం. ప్రత్యర్థులపై కేంద్ర సంస్థల ప్రయోగం, ఫిరాయింపులను ప్రోత్సహించడం దీనికి మరో కోణం. మోడీ మోత, మత రాజకీయాలు గట్టెక్కించగల స్థితి మారిపోయి ఆయన పట్ల ఆదరణ తగ్గుముఖం పట్టినట్టు సర్వేలు, ఎన్నికలు కూడా వెల్లడిస్తున్న పూర్వ రంగంలో, రైతాంగ ఆందోళన, కార్పొరేట్లకు సర్వం ధారాదత్తం చేస్తున్న తీరుపై నిరసన, దేశవ్యాపిత ఉద్యమాలుగా బంద్‌లుగా మారుతున్న నేపథ్యంలో ఇలాంటి కాయకల్ప చికిత్సలు బిజెపిని గట్టెక్కించడం సులభంగా జరిగేది కాదు. ఏడడుగులు వేస్తే వారు వీరవుతారని సామెత. ఏడేళ్ల కేంద్ర పాలనలో బిజెపి నేతలు అచ్చంగా ఆమాటను గుర్తుచేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రులను కీలుబొమ్మల్లా మార్చిన తీరును పునరావృతం చేస్తున్నారు. అంతకంటే వేగంగా. ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా ద్వయం ఈ మూడు మాసాలలో అయిదుగురు ముఖ్యమంత్రులను మార్చేశారు. 2014లో మోడీ అధికారం చేపట్టాక వారే ఎంపిక చేసిన 20 మంది ముఖ్యమంత్రులలో తొమ్మిది తలకాయలు మారాయి. ఇది పాలక పార్టీలో పాతుకుపోయిన అవిశ్వాసానికి ప్రతిబింబమా? పార్టీలో ప్రభుత్వాలలో తమ మాటకు తిరుగు లేదనే ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి ఇదో మార్గంగా ఎంచుకున్నారా? ముఖ్యమంత్రులను దిష్టిబొమ్మలుగా చేయదల్చుకున్నారా? శాసనసభల ఎన్నికలలో మోడీ మ్యాజిక్ పని చేయడం లేదు గనక విగ్రహాలు మార్చి మాయ చేయాలనుకుంటున్నారా?

ఒకే చోట మూడు సార్లు మార్పు

ఉత్తరాఖండ్‌లో వరుసగా మూడు సార్లు ముఖ్యమంత్రులను మార్చడంతో ఈ ప్రహసనం మొదలైంది. త్రివేంద్ర సింగ్ రావత్ స్థానంలో 2021 ఫిబ్రవరి లోనే తీరథ్ సింగ్ రావత్‌ను నియమించారు. వచ్చే ఏడాది ఆరంభంలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు వస్తాయి గనక ముందస్తు జాగ్రత్తగా ఈ మార్పు జరిగిందనుకున్నారు. గత మే నెలలో జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాలు చూశాక ఈ అంచనా మారింది. తీరథ్ సింగ్ రావత్ ఆరెస్సెస్ మార్కు హిందుత్వ వాదాన్ని శ్రుతిమించి నెత్తికెత్తుకుని పాలనలో అసమర్థత చాటుకున్నారు. ఎం.పి గా వున్న ఈయన సెప్టెంబరు లోగా శాసనసభకు ఎన్నిక కావాల్సి వుండింది. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఇరకాటంలో పెట్టడం కోసం ఉప ఎన్నికలను వాయిదా వేస్తున్నట్టు ప్రచారం సాగింది. ఆ ముసుగులో తీరథ్ సింగ్‌ను తప్పించి పుష్కర్ సింగ్ దామీని ఎన్నుకున్నారు.

యెడ్డికి స్వస్తి

కర్ణాటకలో గాలి జనార్ధనరెడ్డి వంటి బడా బాబులకు లోబడిపోయి లింగాయత్ కార్డు కూడా ప్రయోగించి తొలి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన యెడ్యూరప్ప ఆ అవినీతి ఆరోపణల తోనే గతంలో తొలగించబడ్డారు. స్వంతంగా పార్టీ పెట్టుకుని విఫలమై మళ్లీ బిజెపిలో చేరారు. కుమారస్వామి ప్రభుత్వాన్ని కూలదోయడంలో కీలక పాత్ర వహించి మళ్లీ సిఎం అయ్యారు. 78 ఏళ్ల యెడ్యూరప్పను మార్చడం జరుగుతుందని కథనాలు వస్తున్నా ఆయన ముఠాలను సమీకరిస్తూ నెట్టుకొచ్చారు. అయినా అధిష్టానం తన స్థానంలో బసవరాజ్ బొమ్మైని ఎంపిక చేసింది. దక్షిణాదిన తమకు అవకాశమున్న ఒకే రాష్ట్రంలో మళ్లీ గెలవడం కష్టమన్న అంచనానే ఇందుకు కారణమన్నది స్పష్టం. అయినా ఇప్పటికీ బొమ్మై తో ఎడ్యూరప్ప వర్గం సఖ్యతగా వుండటం లేదు. అనేక నిర్ణయాలు బెడిసికొడుతున్నాయి. ఈ మధ్యనే గాలి జనార్ధనరెడ్డికి స్వంత జిల్లా బళ్లారిలో పర్యటించేందుకు బెయిలు నిబంధనలు సడలించి సుప్రీం అనుమతినిచ్చింది. ఆ వర్గాన్ని సంతృప్తిపర్చేందుకు బసవరాజ్ ఎన్ని తంటాలు పడినా యెడ్యూరప్ప లోలోపల మంత్రాంగం సాగిస్తున్నారు.

అస్సాంలో ఆరంభం

మొన్న మే మాసంలో బిజెపి అధికారం నిలబెట్టుకున్న రాష్ట్రం అస్సాంలో ముఖ్యమంత్రి శర్వానంద సోనేవాల్‌ను గాక హేమంత బిస్వాస్ శర్మను నియమించినపుడే ఈ మార్పులు మొదలైనాయి. ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా శర్మ గతసారి ఎన్నికల ముందు కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరారు. రాగానే సిఎం ను చేస్తే జీర్ణం కాదనే సంకోచంతో అప్పటికి సోనేవాల్‌ను ఎంపిక చేసి శర్మకు ఈశాన్య రాష్ట్రాల బాధ్యత అప్పగించారు. ఆయన ఫిరాయింపు ఎత్తుగడలతో చాలా చోట్ల బిజెపి కి అధికారంలో చోటు సాధించారు. అస్సాం పీఠం ఎక్కిస్తే ఆరెస్సెస్‌ను మెప్పించడంకోసం అడుగడుగునా అతిగా వ్యవహరిస్తున్నారు.

స్వంత పీఠం గుజరాత్‌లో...

ఇవన్నీ ఒక ఎత్తు కాగా మోడీ స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో విజరు రూపానీని తప్పించి భూపేంద్ర పటేల్‌ను పూర్తి కొత్త మంత్రులతో నియమించారు. ఈ ఏడేళ్లలో గుజరాత్‌లో ఇది మూడో మార్పు. మోడీ ప్రధాని కాగానే ఆనందీబెన్ పటేల్‌ను ఎంపిక చేశారు. తర్వాత రూపానీని తెచ్చారు. 2017లో అత్తెసరు మెజార్టితోనే అధికారానికి రావడం, పరిపాలన అసమర్థంగా సాగడం, ఇటీవల కోవిడ్‌ను ఎదుర్కోవడంలో ఘోర వైఫల్యం మార్పునకు కారణాలుగా చెబుతున్నారు. అయితే దీని బాధ్యత మోడీకే ఆపాదించాల్సి వుంటుంది. అక్కడ ముఖ్యమంత్రిగా ఎవరిని కూర్చోబెట్టినా వాస్తవాధికారం ఆయన చేతిలోనే పెట్టుకున్నారు. మోడీకి అత్యంత విశ్వాసపాత్రుడైన కైలాసనాథన్ అనే అధికారి ముఖ్యమంత్రి కార్యాలయంలో నిజమైన నిర్ణయాధికారం చలాయిస్తుంటారు. ఆయనకు మూడుసార్లు పదవీకాలం పొడగించారు. గుజరాత్ అంతటా మోడీ ప్రచారమే నడుస్తుంటుందిగాని రాష్ట్ర నేతలది కాదు. ఆనందీ బెన్‌ను ఎన్నికలకు 16 నెలల ముందు, రూపానీని 15 నెలల ముందు తప్పించారు. గుజరాత్ నమూనాను చూపించి దేశంలో గెలిచిన వారు అక్కడే ఎందుకు ఇన్ని మల్లగుల్లాలు పడుతున్నారు? రాష్ట్రాలలోనూ తన బొమ్మతోనే గెలుస్తామని బీరాలు పోయే మోడీ సి.ఎం లను ఎందుకు మారుస్తారు? వారిని మార్చడం ద్వారా పార్టీ రాజకీయ బాధ్యతనే గాక వ్యక్తిగతంగా తన భారం కూడా దింపుకుంటారన్న మాట.

మరో ఆరు రాష్ట్రాల పరిస్థితి

దేశంలో కాంగ్రెస్‌కు మూడు రాష్ట్రాలుంటే బిజెపికి స్వంతంగా పది రాష్ట్రాలు మిగిలాయి. వీటిలో గోవా, హిమాచల్ ప్రదేశ్ (ఉత్తరాఖండ్‌తో సహా) చేజారిపోవచ్చని మోడీ బృందం భావిస్తున్నది. హిమాచల్ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్, హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ కూడా వేటు పడుతుందని సిద్ధమై వున్నారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవిస్, జార?ండ్‌లో రఘువీరదాస్ ఇప్పటికే పదవి కోల్పోయారు. అన్నిటికన్నా పెద్ద రాష్ట్రమైన యు.పి లో యోగి ఆదిత్యనాథ్‌ను మార్చబోయి చివరి నిముషంలో ఆగారు. మధ్యప్రదేశ్ లోనూ శివరాజ్ సింగ్ చౌహాన్ గాక కొత్తవారి నాయకత్వంలో వెళితే ఉపయోగమని అంచనాలు వేస్తున్నారు. గుజరాత్‌లో లాగే అక్కడ కూడా హఠాత్తుగా ఈ మార్పు జరిగితే ఆశ్చర్యపోనవసరం లేదు. ఇదంతా మోడీ షా ద్వయం ఆధిపత్య ప్రదర్శనగా కొంతమంది చెబుతున్న వివరణ పాక్షికమైంది మాత్రమే. మేడిపండు చందంగా మారిన బిజెపి అభద్రత దీనికి మూల కారణం. త్రిపుర వంటి చోట ఘోరమైన నిర్బంధానికి, దాడులకు తెగబడుతున్నారు. ప్రత్యర్థులపై కేంద్ర సంస్థల ప్రయోగం, ఫిరాయింపులను ప్రోత్సహించడం దీనికి మరో కోణం. మోడీ మోత, మత రాజకీయాలు గట్టెక్కించగల స్థితి మారిపోయి ఆయన పట్ల ఆదరణ తగ్గుముఖం పట్టినట్టు సర్వేలు, ఎన్నికలు కూడా వెల్లడిస్తున్న పూర్వరంగంలో, రైతాంగ ఆందోళన, కార్పొరేట్లకు సర్వం ధారాదత్తం చేస్తున్న తీరుపై నిరసన, దేశవ్యాపిత ఉద్యమాలుగా బంద్‌లుగా మారుతున్న నేపథ్యంలో ఇలాంటి కాయకల్ప చికిత్సలు బిజెపిని గట్టెక్కించడం సులభంగా జరిగేది కాదు. ముచ్చటగా ముగ్గురే ముఖ్యమంత్రులున్న కాంగ్రెస్ పరిస్థితి ఇంకా అధ్వాన్నం. పంజాబ్‌లో రెండోసారి ముఖ్యమంత్రి అయిన కెప్టెన్ అమరీందర్‌సింగ్...కొత్త పిసిసి అధ్యక్షుడు నవజోత్‌సింగ్ సిద్ధు దాడి భరించలేక రాజీనామా చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో భూపేష్ భగల్, ఐ.ఎస్.సింగ్ దేవ్ నుంచి, రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ నుంచి ఇలాగే సవాళ్లు ఎదుర్కొంటున్నారు. రాహుల్, ప్రియాంక గాంధీలు వారిని మారుస్తారనే అంచనాలున్నాయి. మరి ఆ పార్టీ కూడా బిజెపితో పోటీ పడుతుందా ?

## గణేష్ నిమజ్జనానికి నిరంతర విద్యుత్ సరఫరా

### వికారాబాద్ డిఈ సూర్యనారాయణ



వికారాబాద్ బ్యూరో 19 సెప్టెంబర్ ప్రజాపాలన : వికారాబాద్ లో జరిగే గణేష్ నిమజ్జనానికి నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందని డిఈ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో విలేఖరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ పరిధిలో 14 ముఖ్య లొకేషన్లను గుర్తించి విద్యుత్ సిబ్బందిని నియమించి బాధ్యతలు అప్పగించామని స్పష్టం చేశారు. 33/11కెవి వికారాబాద్ ఎస్ఎస్ లో ఎస్ఎల్ఐ మధుసూధన్, ఆపరేటర్లు రాజు లక్ష్మయ్యలు. ఎన్టీఆర్ ఎక్స్ రోడ్ లో సబ్ ఇంజనీర్ టి.సందీప్ బాలక్రిష్ణ. బిజెఆర్ కూడలిలో లైట్మట్మన్ ఇన్స్పెక్టర్ రహీం ఆర్టిసియన్ సాయన్న. హనుమాన్ టెంపుల్ ప్రాంతంలో ఎల్ జె యంం వినయ్ ఆర్టీసీయన్ కాశయ్య. రామ్ మందిర్ ప్రాంతంలో లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య జెఎల్ఎమ్ హరీష్. రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతంలో లైన్మెన్ శివారెడ్డి ఆర్టీసీయన్ రాములు. కూరగాయల మార్కెటట్ ప్రాంతంలో మహేష్ ఆంజనేయులు ఎంఆర్పి పెట్రోల్ పంప్ ప్రాంతంలో మాన్సింగ్ నర్సింలు. ఆలంపల్లి ప్రాంతంలో చరణ్ ప్రశాంత్. కొత్త గడి ప్రాంతంలో నర్సింలు్ను సత్తయ్య. కొంపల్లి చెరువు దగ్గర జహంగీర్ వీరేశం సంతోష్. ఎఫ్ ఓ సి ఎం ఎస్ టి చౌరస్తాలో రామ్నాథ్ మధుసూదన్ బాలరాజ్. పెన్నేపల్లి ప్రాంతంలో శంకర్ సత్తయ్య. ఇంద్ర నగర్ ప్రాంతంలో సతీష్ యూసుఫ్ లు విధులు నిర్వహిస్తారని వివరించారు.

## రవింద్ర భారతిలో ప్రదర్శించిన మండల కళాకారులు నటించిన నాటకం

జన్నారం, సెప్టెంబర్19, ప్రజాపాలన :జన్నారం మండం పానకల్ గ్రామానికి చెందిన తెలంగాణ నేషనల్ ఫోక్ ఆర్టిస్ట్ దుర్గం అన్నపూర్ణ నటించిన గీ పృష్ఠ నారిగీ నాటకాన్ని శుక్రవారం రవింద్ర భారతిలో ప్రదర్శన చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రవింద్ర భారతిలో నిర్వహించిన తియేటర్ ప్లే లో భాగంలో పెరర్ ఆర్ట్" క్రిమేషన్ వారు నిర్వహించిన తెలంగాణ నాటకానికి "హిమజ శరత్ సుంకరి దర్శకత్వం వహించగా ఇట్టి నాటకాన్ని' శరత్ సుంకరి రచించడం జరిగింది. పృష్ఠ నారి అనే చిత్రం ఒక ప్రయోగాత్మక నాటకం. ఇది పూరిగా తెలంగాణ బాషలో రాయడం జరిగింది. ఈ నాటకం మొక్క ఇలా వృత్తం ఒక యువతి శిపుడి వరంతో చెట్టు గా మారితే ఎలా వుంటుంది. అలా చెట్టుగా మారిన యువతి నాటకం మొక్క ముఖ్య ఉద్దేశం. ఇందులో పుష్పనారి తల్లి, "గా జన్నారం మండం పానకల్ గ్రామానికి చెందిన తెలంగాణ నేషనల్ ఫోక్ ఆర్టిస్ట్ దుర్గం అన్నపూర్ణ రంగమ్మా గా పాత్ర పోషించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి . ముఖ్య అతిథులుగా తెలంగాణ బాష సంస్కృతిక శాఖ చైర్మన్ మామిడి హరిక్రిష్ణ , కేంద్ర మాజి మంత్రి సముద్రాల వేణుగోపాల్ చారి హాజరవడం జరిగింది. అలాగే ఇతర జిల్లా కళాకారులు పాల్గోనడం జరిగింది.

## గణేష్ పూజా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్లు కార్పొరేటర్లు నాయకులు



మేడిపల్లి సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 15, 17 మరియు 25వ డివిజన్లోని వివిధ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద గణనాథులకు ప్రత్యేక పూజలు మరియు అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, మేడిపల్లి డిఐ జానీ, కార్పొరేటర్లు బండారు మంజుల రవీందర్, హరిశంకర్ రెడ్డి, యాసారం మహేశ్వరి మహేష్, అమర్ సింగ్, బండి రమ్య సతీష్ గౌడ్, భీం రెడ్డి నవీన్ రెడ్డి, పిట్టల మల్లేష్, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి పాల్గొని గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కాలనీ ప్రెసిడెంట్లు, కాలనీ పెద్దలు, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి సెప్టెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి నియోజకవర్గం పరిధిలోని బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామానికి చెందిన దుర్గం రమణకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం నాడు స్థానిక క్యాంపు కార్యాలయంలో అందజేసిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు అనారోగ్య కారణాల వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో తను పంపించిన దరఖాస్తులు అన్నింటికీ ఎంతోకొంత ఆర్థిక సహాయం అందజేస్తున్న ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు, అదేవిధంగా లబ్ధిదారులు కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల తెరాస అధ్యక్షుడు దత్తు మూర్తి, స్థానిక తెరాస కార్యకర్తలు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులుగా పల్లె నర్సింగ్ రావు



మేడిపల్లి, సెప్టెంబర్19 (ప్రజాపాలన ప్రతినిధి) : చిలుకానగర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులుగా పల్లె నర్సింగ్ రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు చిలుకా నగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్లో ఏర్పాటు చేసిన క్షేత్రస్థాయిలో టీఆర్ఎస్ పార్టీ నిర్మాణం, డివిజన్ నూతన కమిటీ, చిలుకా నగర్ డివిజన్ విస్తృతస్థాయి సమావేశానికి అధ్యక్షత వహించిన బన్నల ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి, టీఆర్ఎస్ కె.వి రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య , గాదె నిర్మల రెడ్డి, అరటికాయల భాస్కర్ ముదిరాజ్, ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ వేముల సంతోష్ రెడ్డి ,గరిక సుధాకర్ లు పార్టీ కమిటీలను నిర్మాణం చేశారు. ఈ మేరకుచిలుకానగర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులుగా పల్లె నర్సింగ్ రావు , ప్రధాన కార్యదర్శిగా కొక్కొండ జగన్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా వెంకటేష్ , బీసీ సెల్ అధ్యక్షులుగా మొగిలిచర్ల రామచంద్రం, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా రవీందర్ గౌడ్ , ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రామచందర్ ,ఎస్టి సెల్ అధ్యక్షులుగా రవికుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా అబ్బు బాయ్, ప్రధాన కార్యదర్శి ఫరూక్, మహిళ అధ్యక్షురాలుగా సుభద్ర, మహిళా ప్రధాన కార్యదర్శి సరిత ,యూత్ అధ్యక్షుడిగా రాజు యాదవ్ ,సోషల్ మీడియా అధ్యక్షులుగా బింగి శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నేర్దం భాస్కర్ గౌడ్, జల్లీ మోహన్, కొండల్ రెడ్డి, పిట్టల నరేష్, గుడి మధుసూదన్ రెడ్డి , మోహన్ రెడ్డి , పండ్ల కిషన్, వి .బీ. నరసింహ ,నర్సింగరావు, కొంపల్లి రవీందర్, అకిటి బాల్ రెడ్డి, వెంకటేష్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, వెంకటేష్,బింగి శ్రీనివాస్,రామానుజం, ప్రసాద్, సుభద్ర, సరిత, అండాలు, లక్ష్మీ, రేపాక కుమారస్వామి, తిప్పని సంపత్, కంచర్ల సోమిరెడ్డి, సూరం శంకర్, జెసిబి రాజు, అరటికాయల వంశీ ముదిరాజ్, ప్రశాంత్ గౌడ్ ,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు వివిధ కాలనీలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అభిరుచికి తగిన రంగాలను ఎంచుకొని రాణించాలి

### రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉషిరెడ్డి





వికారాబాద్ బ్యూరో 19 సెప్టెంబర్ ప్రజా పాలన : నేటి యువత తమ అభిరుచికి తగిన రంగాలను ఎంచుకుని రాణించాలని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉషిరెడ్డి హితవు పలికారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏదైనా రంగాన్ని ఎంచుకునేటప్పుడు కమిట్మెంట్ ఉండాలని సూచించారు. శారీరకంగా మానసికంగా తత్వం కలిగి ఉన్నప్పుడే క్రీడలలో రాణిస్తారని పేర్కొన్నారు. కబడ్డీ ఆటలో ప్రాథమిక అంశాలపై దృష్టి పెట్టి సాధన చేస్తే విజయం చేకూరుతుందని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో కబడ్డీ అసోసియేషన్ తరపున స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు నా శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవన్ నాయక్ మాట్లాడుతూ కబడ్డీ ఆటకు నయా పైసా ఖర్చు ఉండదని తెలిపారు. ప్రతి గ్రామంలో లో మార్పు లేని ఆట ఏదైనా ఉన్నదంటే అది కేవలం కబడ్డీ ఆట మాత్రమే అని గుర్తు చేశారు. కబడ్డీ కోర్టును గీయడానికి పరికరాలు అవసరం లేకున్నా చేతి వేళ్లతో గీయవచ్చని వివరించారు. కబడ్డీ ఆటలో మెలకువలను ఒడిసి పట్టుకోవాలని సూచించారు. ఒక ఆటగానికి సమర్థత ఆలోచన వివేకము సమయస్ఫూర్తి దీర్ఘకాల శ్వాస అత్యవసరమని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వికారాబాద్ ప్రాంతం నుండి జాతీయ కబడ్డీ పోటీలలో కనీసం 5 మంది ఆటగాళ్లు ఉండేటట్లు తయారు చేస్తామన్నారు. ఇంతవరకు తెలంగాణ రాష్ట్రం నుండి కబడ్డీ పోటీలలో ఒకే ఒక్క ఆటగాడు ఉండేవాడని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్, కోశాధికారి బాబన్న వికారాబాద్ చైర్మన్ వెంకటరమణ కార్యదర్శి సాయి రెడ్డి ప్రిన్సిపాల్ గంగా రామ్ నాయక్ ఆర్గనైజర్ సుభాష్ ధారూర్ వైస్ ఎంపీపీ విజయ్ నాయక్ సేవాలాల్ అధికార ప్రతినిధి రవి నాయక్ రాఘవేంద్ర గౌడ్ జిల్లా అధ్యక్షులు పరశు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుపై జరిగిన దాడిని ఖండించిన తెదేపా నాయకులు



బెల్లంపల్లి సెప్టెంబర్ 19 ఇది ప్రజా పాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ తెదేపా నాయకులు రాజ్ కుమార్ పాండే, మని రామ్ సింగ్ లు అన్నారు. ఆదివారం నాడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల పేద ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్న తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి గుండాలు జోగి రమేష్ అతని అనుచరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే వారిని అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెదేపా రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్ పాండే,టిఎన్టియుసి నాయకులు మనీ రామ్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ పాండే మనీ రామ్ సింగ్, పట్టణ ఉపాధ్యక్షుడు బోల్లు మల్లయ్య, ఎండి హసన్, గంగాధర్ గౌడ్, సదానందం, విజయ్, అజయ్ శర్మ, హరికిషన్ పాండే, వెంకటేష్, ప్రకాష్, నరేందర్, గోపాల్, శంకర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ వ్యాక్సిన్ పై ఇంటింటా అవగాహన




బెల్లంపల్లి సెప్టెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి మున్సిపాలిటీ ఒకటో వార్డు పరిధిలోని ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేయించుకోవాలని ఒకటవ వార్డు కౌన్సిలర్ సూరం సంగీత బానేష్ తెలిపారు. ఆదివారం నాడు వార్డు పరిధిలోని ఇళ్ళల్లో వైద్య సిబ్బంది తో పాటు ఇంటింటికి తిరుగుతూ వార్డు ప్రజలకు కోవిడ్ వ్యాక్సిన్ పై అవగాహన కల్పిస్తూ వ్యాక్సిన్ తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే దుర్గంచిన్నయ్య, జిల్లా కలెక్టర్ భారతి హోళీ కేరి,ల సూచనల మేరకు ఒకటవ వార్డు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 4 రోజుల క్రితం ప్రత్యేకంగా వ్యాక్సిన్ కేంద్రం ఏర్పాటు చేశారని అందరికీ అవగాహన కల్పిస్తూ ఇల్లిల్లూ తిరుగుతూ 18 సంవత్సరాలు నిండిన వారికి మొదటి డోసు వ్యాక్సిన్ వేయిస్తూ, మొదటి డోసు చేసుకున్నవారికి రెండవ డోస్ వేఇస్తూ ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేసుకునే విధంగా అవగాహన కల్పిస్తూ వ్యాక్సిన్ వేయిస్తున్నామని ఈ నాలుగు రోజుల్లో186 మందికి వ్యాక్సిన్ వేయించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సూరం. సంగీత బాణేష్ మరియు వార్డు ప్రత్యేక అధికారి సి ఓ మల్లేపల్లి రామకృష్ణ, అర్ పి రమ, అంగన్వాడి టీచర్ రాధాబాయి, ప్రభుత్వ వైద్య సిబ్బంది ఏఎన్ఎం చంద్రకళ, ఆశా వర్కర్ లలిత, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి ప్రతిమలను ఏర్పాటు చేసిన మండపాలకు రూ 5 వేలు అందజేసిన మేయర్లు



మేడిపల్లి, సెప్టెంబర్19 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో 3వ డివిజన్ సాయి మహాదేవ్ నగర్, ఇంద్రప్రస్థా కాలనీ,15వ డివిజన్ విహరిక కాలనీ,25వ డివిజన్ క్రాంతి కాలనీ,1వ డివిజన్ ఈస్ట్ కమలా నగర్, విశ్వం విహార్ కాలనీ,26వ డివిజన్ శంకర్ నగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను సందర్శించి, మట్టి గణపతి ప్రతిమలను ఏర్పాటు చేసిన వారికి రూ 5 వేల రూపాయల నగదును మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ లు అందజేశారు. అనంతరం మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, బండారు మంజుల, పిట్టల మల్లేష్, భీంరెడ్డి నవీన్ రెడ్డి, అమర్ సింగ్, కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదేశ్వర్ రెడ్డి, డిఐ జానీ, నాయకులు పప్పుల అంజిరెడ్డి, బైటింటి ఈశ్వర్ రెడ్డి, బండారు రవీందర్, బండి సతీష్ గౌడ్, జావిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి సూరం శెట్టి నాగభూషణం



మధిర సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం సిద్దినేని గూడెం గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి సూరం శెట్టి నాగభూషణం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మాజీ సొసైటీ చైర్మన్ పుల్లారెడ్డి మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దా రా బాలరాజు సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ,కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర కోటేశ్వర రావు జింకల కోటేశ్వరరావు సంగయ్య గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సూరం శెట్టి రాము, నెల్లూరి కమలాకర్, గ్రామ పెద్దలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినారు.

## బాలాపూర్ భజన మండలి సభ్యులకు సన్మానం



బాలాపూర్:సెప్టెంబర్19,ప్రజాపాలన : బాలాపూర్ అయ్యప్ప సేవా సమితి గురు స్వామి వంగేటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యములో బాలాపూర్ బజాన మండలి కొలన్ జగన్ రెడ్డి, గుండోజి వెంకట చారి, నీరుడు నగేష్, పాల్వాయి శ్రీకాంత్, ముత్యాల వినోద్, బల్ రెడ్డి డోలక్ ఆర్టిస్ట్ సజన్ బాలాపూర్ గణేశుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు సామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పలువురు సభ్యులు కలిసి భజన మండలి సభ్యులు అందరికీ శాలువాతో సన్మానించి లడ్డు ప్రసాదం అందజేశారు.

## నేషనల్ హెల్త్ వాలంటీర్స్ క్యాంపెయిన్



బోనకల్, సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి:బోనకల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కరోనా ను సమిష్టిగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేషనల్ హెల్త్ వాలంటీర్స్ క్యాంపెయిన్ లో భాగంగా హెల్త్ క్యాంపెయిన్ కన్వీనర్ దొంతు జ్వాలా నరసింహ, కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాక్సినేషన్ పక్రియను స్వయంగా పరిశీలించి ఉన్నత ప్రమాణాలు మరియు మార్గదర్శకాలను సూచించారు. ఇదే సందర్భంలో భారత ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా నిర్వహించిన మెగా వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా సుమారు 2 కోట్ల వ్యాక్సిన్ ఒకేరోజు వేసి రికార్డ్ సృష్టించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సీనియర్ నాయకులు గుడిమళ్ళ పాపారావు, ఎన్ఆర్ఐ బీజేపీ యువనేత బీపీ నాయక్,మండల అధ్యక్షులు అప్పారావు,మండల కార్యదర్శి గంగుల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, మండల యువ మోర్చా అధ్యక్షుడు పరుశురాం, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు జంపాల రవి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్యకు ఘనమైన వీడ్కోలు.. నీలం పద్మ



యాదాద్రి జిల్లా 19 సెప్టెంబర్ ప్రజాపాలన: ఘనంగా బొజ్జ గణపయ్యకు నిమజ్జనం చేసిన భక్తులు.ఆలేరు లో నీలం పద్మ వెంకటస్వామి దంపతులు ఘననాధునికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఆలేరు లోని ఇతర మండపాలలో భక్తులు భక్తి శ్రద్ధలతో తమ తమ స్తోమతను బట్టి వినాయక మండపాలలో కొలువైన ఏకదంతాయ నమః అంటూ ఘనంగా పూజలు నిర్వహించి చివరి రోజైన ఆదివారం నాడు వినాయకుని ప్రతిమలను దగ్గరలోని చెరువు కుంటల్లో నిమజ్జనం చేసినారు. భక్తులకు ఎలాంటి విఘ్నాలు కలగ కుండా చూడాలని మళ్లీ వచ్చే చవితి వరకు సెలవంటూ గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.


బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్యా.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


# సెంటర్ పేరు లేకుండా పరీక్షల హాల్ టికెట్లు... అవస్థలో విధ్యార్థులు

హైదరాబాద్ సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి:పరీక్ష సెంటర్ పేరు లేకుండా హాల్ టికెట్లు. తమ పరీక్షలు రాయడం ఎక్కడో! అనే అయోమయంలో అంబేద్కర్ విశ్వవిద్యాలయం పీజీ విద్యార్థులు. 2018-19 విద్యా సంవత్సరం నుండి మొదటి సారిగా పిజి స్థాయిలో కొన్ని కోర్సులు సెమిస్టర్ విధానం ద్వారా పిజి కోర్సుల విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. అంటే రెండు సంవత్సరాల కోర్సు సెమిస్టర్ విధానంలో ఈ క్రింది విధంగా ఉంటుందన్నారు.

మొదటి సంవత్సరం: సెమిస్టర్-1,సెమిస్టర్-2 మరియు రెండవ సంవత్సరం: సెమిస్టర్-3, సెమిస్టర్-4 అనే విధంగా ఉంటుందన్నారు.ఇందులో భాగంగా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం పరీక్షల టైమ్ టేబుల్ విడుదల చేశారు.తేదీ 22 సెప్టెంబర్ నుండి 26 సెప్టెంబర్ వరకు పీజీ రెండవ సెమిస్టర్ పరీక్షలు మరియు 28 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 3 వరకు మొదటి సంవత్సరం పిజి పరీక్షలు జరుగుతాయని విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం నుంచి ప్రకటన విడుదల చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించిన హాల్ టికెట్ మొదటి సెమిస్టర్ మరియు రెండవ సెమిస్టర్ పరీక్షల సెంటర్ పేరుతో హాల్ టికెట్లు ముద్రించి ఉండాలి. ఇందుకు భిన్నంగా మొదటి



Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY
HYDERABAD, TELANGANA STATE, INDIA. Ph: 040-23680241/246/291/491.
Recognised by NCTE/RCI and Distance Education Bureau (DEB)
PG EXAMINATION HALLTICKETS - 2021

Go To Home Page

Hall Ticket No : 228
Candidate Name :
Date Of Birth:
Father Name : NARSAIAH A
Medium : English
Social Status :
Course : M.A. Journalism and Mass Communication

FIRST SEMESTER

| PAPERCODE | PAPERNAME | FLAG | EXAMDATE |
|---|---|---|---|
| 18901 | Basics of Communication and Journalism | T | 28-09-2021 |
| 18902 | Communication Theories | T | 29-09-2021 |
| 18903 | History of Media | T | 30-09-2021 |
| 18904 | Writing and Reporting for Media | T | 01-10-2021 |
| 18905 | Broadcast Media | T | 03-10-2021 |

First Year Examination Center: 228:SOCIAL SCIENCES STUDY CENTRE, ACADEMIC BUILDING, UNIVERSITY CAMPUS, JUBLIEE HILLS,
Second Year Examination Center:
Examination Timings:2:00 P.M to 5:00 P.M

మొదటి సెమిస్టర్ హాల్ టికెట్

సంవత్సరం పరీక్షలు రాసే వారికి జూబ్లీ హిల్స్ లోని 228 సోషల్ సైన్సెస్ స్టడీ సెంటర్ ను పరీక్షల సెంటర్ గా మరియు రెండవ సంవత్సరం పరీక్షలు రాసే వారికి సికింద్రాబాద్ పద్మారావు నగర్ లోని 139 స్టడీ సెంటర్ అయిన సర్దార్ పటేల్ కళాశాల పరీక్ష సెంటర్ గా హాల్ టికెట్ల లో పేర్కొన్నారు. విద్యార్థులు తమ. పీజీ హాల్ టికెట్ మొదటి సెమిస్టర్ పరీక్ష సెంటర్ మరియు రెండవ సెమిస్టర్ పరీక్ష సెంటర్ అని ముద్రించాలి. ఇందుకు భిన్నంగా మొదటి సంవత్సరం పరీక్ష సెంటర్ మరియు రెండవ సంవత్సరం పరీక్ష సెంటర్ అని ముద్రించడం తో విద్యార్థులు తాము మొదటి సెమిస్టర్ మరియు రెండవ సెమిస్టర్ అయితే ఇలా ముద్రించారు అని ఆందోళనకు గురవుతున్నారు. విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం పరీక్షలు జరిగే సెంటర్ విషయంలో కంప్యూటర్ సాఫ్ట్వేర్ లో తగు సవరణలు వెంటనే చేసి విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఇబ్రహీంపట్నం గోశాలలో ఖాదీ గ్రామీణ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం

### ఖాదీ గ్రామీణ పరిశ్రమల దక్షిణ రాష్ట్రాల చైర్మన్ పేరాల శేఖర్ రావు



ఇబ్రహీంపట్నం సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని గోపాల గోశాల, గాంధీ గ్లోబల్ సంస్థలు, రామచంద్ర ప్రకృతి ఆశ్రమం, ప్రకృతి సెలయేరును శనివారం నాడు ఖాదీ గ్రామీణ పరిశ్రమల దక్షిణ రాష్ట్రాల చైర్మన్ పేరాల శేఖర్ రావు, ఏబీవీపీ మాజీ జాతీయ అధ్యక్షుడు మురళీ మనోహర్ , మాజీ ఏబీవీపీ జాతీయ సహ సంఘటన కార్యదర్శి లక్ష్మణ్, గాంధీ గ్లోబల్ సంస్థ చైర్మన్ రాజేందర్ రెడ్డి, దశరథ గౌడ్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం మండలాల గో సేవా ప్రముఖ్ యంపల్ల సుధాకర్ రెడ్డి గోపాల్ గోశాల ను సందర్శించారు. గోపాల్ గోశాలలో గోవుల నుండి తయారుచేస్తున్న ఉత్పత్తులను గోధూళితో తయారయ్యే గోబర్ గ్యాస్, పాల ఉత్పత్తి, గోసంరక్షణ మరియు ప్రకృతి సెలయేళ్ళు, పచ్చిక బయళ్లు, నీటి వనరులు, ప్రకృతి రమణీయాన్ని చూసి సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా పేరాల శేఖర్ రావు మాట్లాడుతూ తూ ప్రతి గోశాల స్వయం సమృద్ధ మైనటువంటి ఒక ఆర్థిక వ్యవస్థగా అది గోశాల మారవచ్చని అన్నారు. ఆర్గానిక్ ఫార్మింగ్, అగర వత్తులు, పేస్టులు, సబ్బులు, షాంపూలు తయారీ గోసంరక్షణ ద్వారా హైదరాబాద్ చుట్టుపక్కల 80 గోశాలల ద్వారా సదస్సును నిర్వహించి శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాల ఏర్పాటు చేయవచ్చని అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కె వి హెచ్ పి ద్వారా చొరవ తీసుకోవాలనీ నిర్ణయించామని అన్నారు. ప్రాచీన కులవృత్తులకు సంబంధించిన కుమ్మర, కం సాలి, చాకలి, మంగలి, ఇతర కులాలకు అత్యాధునికంగాకంగా యంత్రాలతో వస్తువులు తయారు చేసే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని ఈ సెంటర్ ను ముందుకు తీసుకు వెళతామని తెలియజేశారు. భారతీయ శాస్త్ర విజ్ఞానంతో దేశీ కోళ్లు, దేశ సంపద, డెవలప్ చేయడం సమాజంలో అందరూ ఆ స్థితికి వచ్చేలాగా పరిశోధన చేయడం ద్వారా ఈ గోశాల ప్రాంతాన్ని ఒక పరిశోధన కేంద్రంరీ (సెర్చ్ సెంటర్) గా మార్చవచ్చని అన్నారు. భారతీయమైన విజ్ఞాన సంపద ను పంచేందుకు 100 ఎకరాలలో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలనే కోరిక గున్న రాజేందర్ రెడ్డి కి ఉందని గుర్తు చేశారు. 10 ఎకరాల్లో చేనేత వస్త్రాలు తయారీ కోసం ఖాళీ పరిశ్రమ ఏర్పాటుకు సహకరిస్తామని అదేవిధంగా గా గ్రామీణ కుల వృత్తుల కోసం అనేక ఆధునికయంత్రాలను కొంతమందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. కుమ్మరుల కు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు ఇక్కడ 100 రకాల ఉత్పత్తులు తయారు చేయవచ్చని పశువుల పేడ మూత్రము తదితర సౌకర్యాలు ఉన్నాయని ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేసినట్లయితే చాలామందికి ఉపాధి దొరుకుతుందని పేరాల శేఖర్ రావు పేర్కొన్నారు.

## వ్యాక్సినేషన్ ప్రతి ఒక్కరు వేయించుకోవాలి: సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి



ఇబ్రహీంపట్నంసెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో సర్పంచ్ బూడిద రామి రెడ్డి ఆధ్వర్యంలో కరోనా మహమ్మారి నివారణ కై కో వ్యాక్సిన్ టీకాలు 18 సంవత్సరాలు పైబడిన యువతీ యువకులు గ్రామ ప్రజలందరికీ టీకాలు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో వేయడం జరగాలని సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి అని ప్రారంభించారు. కరోనా మహమ్మారి వినాయక చవితి సందర్భంగా రూపుమాపాలని కరోనా సోకకుండా అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ నేటి తరం నేతలకు ఆదర్శం: ఎమ్మెల్యే కందాల



పాలేరు సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి.మండలం పైనం పల్లి నేటి తరం నాయకులకు దివంగత నేత నాగుబండి సత్యనారాయణ ఆదర్శమని పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, అన్నారు. ఆదివారం నేలకొండపల్లి మండలంలోని పైనంపల్లి గ్రామంలో నాగుబండి సత్యనారాయణ స్మారక మందిరం, కాంస్య విగ్రహాన్ని కందాళ ఉపేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిసిఎంస్ డైరెక్టర్, నాగుబండి సత్యనారాయణ తనయుడు నాగుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో కందాళ... మాట్లాడుతూ దివంగత నాగుబండి సత్యనారాయణ నిరంతరం ప్రజా సేవలోనే గడిపారని ఉపేందర్ రెడ్డి కొనియాడారు. ఆయన ఆత్మీయతను ఎప్పటికీ మరువలేమన్నారు. ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కందాళ అన్నారు . పేదల పక్షపాతైన నాగుబండి సత్యనారాయణ ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత తన తనయుడు శ్రీనివాసరావు పై ఉందన్నారు. తొలుత గ్రామంలోని శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డిసిఎంస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపిలు వజ్జా రమ్య, బెల్లం ఉమ,జడ్పీ వైస్ చైర్ పర్సన్ మరికంటి ధనలక్ష్మి,మార్కెట్ కమిటీ చ్కెర్మన్ వడ్తియా సెట్రాం నాయక్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, చాట్ల పరుశురాం, పైనంపల్లి ఎంపిటిసి సభ్యులు ఉసిరికాయల లక్ష్మయ్య, సర్పంచ్ కోంద్రు విజయలక్ష్మి నాయకులు నెల్లూరి లీలా ప్రసాద్, వజ్జా శ్రీనివాసరావు,ఆహ్వాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హొమియో హాస్పిటల్ వాలంటీర్లకు ఉచిత దుస్తుల పంపిణీ



మధిర సెప్టెంబరు 19, ప్రజాపాలన ప్రతినిధి: మధిర -మండలం ఆత్కూరు బైపాస్ రోడ్ లోని శ్రీమతి కుందా సావిత్రి హొమియో హాస్పిటల్ నందు మండల విద్యాశాఖాధికారి శ్రీ వై ప్రభాకర్ సమక్షంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు, చేడే శ్రీనివాసరావుల సహకారంతో హాస్పిటల్ లో ఉచిత సేవలు అందిస్తున్న వాలంటీర్స్ చిన్నం రాజేశ్వరి, తాళ్లూరి సుమ,తాళ్లూరి రిషితలకు మేడేపల్లి సాయిరోహన్, ప్రణీతల చేతులమీదుగా రెడీమేడ్ దుస్తులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హొమియో హాస్పిటల్ నిర్వాహకులు సంక్రాంతి శ్రీనివాసరావు,చేడే శ్రీనివాస్ మేడేపల్లి శ్రీనివాసరావు,హరీష్, మురళి కృష్ణ, ఖాసీం,రాజేశ్వరి, సుమ, రిషిత, సాయిరోహన్, ప్రణిత తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి నేర్థం భాస్కర్ గౌడ్



మేడిపల్లి, సెప్టెంబర్19 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్లో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి నెర్థం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ చిత్రపటలకు పాలాభిషేకం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్. ఈ సందర్భంగా నెర్థం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు వైన్స్ షాప్ ల కేటాయింపులలో 15శాతం రిజర్వేషన్లు అమలు చేసిన కేసీఆర్ ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలియజేశారు. బంగారు తెలంగాణ దిశగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాలను సమానంగా చూసే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల వారికి సమాన అవకాశాలు కల్పించడంతో పాటు అన్ని కులాల అభివృద్ధికి దోహదపడుతున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జెల సత్యరాజ్ గౌడ్, పండ్ల కిషన్ గౌడ్, రవీందర్ గౌడ్, నాగరాజు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సుభాష్ గౌడ్, పల్లె నర్సింగ్ రావు,జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, పార్నంది నర్సింగ్ రావు,పిట్టల నరేష్,గుడి మధుసూదన్ రెడ్డి,ఈరెల్లి రవీందర్ రెడ్డి, బాణాల సత్యనారాయణ రెడ్డి,మహేందర్,వేముల పరమేష్, పేరబోయిన వెంకటేష్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరోనా కేసులు లేకుండా ప్రశాంతంగా తరగతులు

### ట్రస్మా జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు రాపోలు



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 19, ప్రజాపాలన :ప్రైవేటు పాఠశాలలో కరోనా కేసులు లేకుండా ప్రశాంతంగా తరగతులు కొనసాగుతు న్నాయని ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత 18 నెలలుగా మూతపడిన పాఠశాలలు సెప్టెంబర్ 1వ తేదీ నుండి కరోనా నిబంధనలు పాటిస్తూ పాఠశాలల్లో ప్రత్యక్ష తరగతులకు ప్రభుత్వం అనుమతించిందని అన్నారు. గడిచిన ఇరవై రోజుల్లో జిల్లాలోని ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలో కూడా ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాకుండా ప్రశాంతంగా ప్రత్యక్ష తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 60 శాతం మంది విద్యార్థులు పాఠశాలలకు హాజరవుతున్నారని తెలిపారు. గత రెండు రోజుల నుండి జిల్లాలో కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో కరోనా కేసులు నమోదయ్యాయని కొంతమంది వ్యక్తులు పనిగట్టుకొని పుకార్లు పుట్టిస్తున్నారని వాటిని పట్టటించుకోవద్దని అన్నారు. వదంతుల వలన చాలామంది తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారని, ఈ పుకార్లను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ట్రస్మా తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం కరోనా పూర్తిగా కంట్రోల్ లోనే ఉందని, వచ్చే మార్చి వరకు థర్డ్ వేవ్ వచ్చే పరిస్థితి లేదని, హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు వెల్లడించారని గుర్తు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూలుకు పంపడానికి భయపడొద్దని హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు భరోసా ఇచ్చారని ఆయన తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాలలకు పంపించాలని కోరారు.

## గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్లు నాయకులు



మేడిపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పివిలేజ్ ఎస్టేట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కుర్రి మహేష్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి బోడుప్పల్ కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్,కొత్త చందర్ గౌడ్,చీరాల నర్సింహా,కోఆప్షన్ సభ్యులు రంగ బ్రాహ్మన్న గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివ శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ మేరకు ముఖ్య అతిధులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుందర్, చంద్రమౌళి, ప్రశాంత్ పాల్గొన్నారు.

# తల్లి పాల అమృతం



తల్లి పాలు బిడ్డకు అమృతసమానం! కొవిడ్ కాలం పాలిచ్చే తల్లుల్లో లెక్కలేనన్ని భయాలు, అనుమానాలకు తెరలేపింది! బిడ్డకు వెలకట్టలేని పోషకాలను అందించే తల్లిపాల చుట్టూ బోలెడన్ని అపోహలు అలుముకున్నాయి! తల్లీబిడ్డల బంధాన్ని దృఢం చేసే చనుపాలు పట్టించే పద్ధతులు, నిల్వ చేసే విధానాల గురించి వైద్యుల వివరణ ఇది! కొవిడ్ కాలం కొనసాగుతోంది. కొత్తగా తల్లయిన మహిళల్లో ఆఫీసులకు వెళ్లే ఉద్యోగినులు ఉంటారు. ఇంటిపట్టునే వర్క్ ఫ్రం హోం చేస్తున్నవాళ్లూ ఉంటారు. ఓ పక్క ఆఫీసు పని, మరో పక్క ఇంటి పని, ఇంకో పక్క బిడ్డ పోషణ. గంట గంటకూ బిడ్డ పాల కోసం ఏడుస్తూ ఉంటే వాడి ఆకలి తీర్చేదెలా? అసలు తానిచ్చే పాలు బిడ్డకు సరిపోతున్నాయా? రోజులో ఎన్ని సార్లు పాలివ్వాలి? ఇలాంటి సందేహాలతో కొత్తగా తల్లయిన మహిళలు అయోమయానికి గురవుతూ ఉంటారు. మరీ ముఖ్యంగా కొవిడ్ సోకిన మహిళల్లో పాల ద్వారా బిడ్డకు ఇన్‌ఫెక్షన్ సోకుతుందేమోననే భయాలు ఎక్కువ. గర్భిణులు, పాలిచ్చే తల్లులకు కూడా వ్యాక్సిన్ అనుమతి లభించినా, బిడ్డకు పాలిస్తున్నంత కాలం వ్యాక్సిన్‌కు దూరంగా ఉండడమే మేలనే ఆలోచనతో ఉంటున్నారు. నిజానికి గర్భిణిగా ఉన్న సమయంలో వ్యాక్సిన్ తీసుకోగలిగితే, ప్రసవ సమయానికి కొవిడ్ సోకే పరిస్థితి తప్పుతుంది. కొవిడ్ ఇన్‌ఫెక్షన్ సోకడం మూలంగా శరీరంలో తయారయ్యే యాంటీబాడీల కంటే వ్యాక్సిన్‌తో తయారయ్యే యాంటీబాడీల మోతాదు ఎక్కువ. గర్భిణులు వ్యాక్సిన్ తీసుకున్నప్పుడు, ప్లాసెంటా ద్వారా గర్భంలోని బిడ్డకు ఇవి చేరుకుంటాయి. పాలిచ్చే తల్లుల్లో చనుపాల ద్వారా ఇవి బిడ్డకు అందుతాయి. కాబట్టి గర్భిణులు, పాలిచ్చే తల్లులూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలి.

**బిడ్డ పదే పదే ఏడుస్తుంటే?**

పుట్టినప్పుడు బిడ్డ జీర్ణాశయం గోలీ అంత చిన్న పరిమాణంలో ఉంటుంది. వారానికి రేగు పండంత, 20 రోజులకు నిమ్మ పండు పరిమాణానికి సాగుతుంది. కాబట్టే పుట్టిన వెంటనే ఉత్పత్తయ్యే 5 నుంచి 7 మిల్లీలీటర్ల చనుపాలు బిడ్డ ఆకలిని తీర్చగలుగుతాయి. బిడ్డ పెరిగే వయసుతో పాటు ఆకలి పెరుగుతూ ఉంటుంది. దానికి తగ్గట్టే తల్లుల్లో పాల పరిమాణం కూడా పెరుగుతూ ఉంటుంది. రోజుల వయసు బిడ్డకు చిన్న జీర్ణాశయం ఉంటుంది. కాబట్టి తాగిన కొద్దీ పాలు త్వరత్వరగా జీర్ణమైపోతూ బిడ్డ గంట గంటకూ ఏడుస్తూ ఉంటుంది. అలాంటప్పుడు తల్లులు బిడ్డకు పాలు సరిపోవడంలేదేమో అని అనుకుంటూ ఉంటారు. నిజానికి బిడ్డ పొట్ట పరిమాణాన్ని బట్టి తల్లులు అవసరాన్ని బట్టి పలుమార్లు పాలు పట్టిస్తూ ఉండాలి. బిడ్డ ఆకలికి తగినట్టు తల్లుల్లో పాల ఉత్పత్తి సహజసిద్ధంగానే పెరుగుతూ ఉంటుంది. పుట్టిన తొలినాళ్లలో బిడ్డకు ఎలాంటి పోషకాలు అవసరమో అవే తల్లి పాలలో తయారవుతాయి. పెరిగే క్రమంలో నెలలవారీగా బిడ్డకు అవసరమైన పోషకాలకు తగ్గట్టుగా తల్లి పాలల్లో మార్పులు చోటు చేసుకుంటూ ఉంటాయి. అలాగే పాలివ్వడం ద్వారా పాల ఉత్పత్తి కూడా పెరుగుతూ ఉంటుంది. పాలివ్వడం వల్ల తల్లులకూ ఆరోగ్యపరంగా లాభాలుంటాయి. శరీరంలోని కొవ్వు కరిగి గర్భంతో పెరిగిన బరువు తగ్గి, చక్కటి శరీరాకృతి దక్కుతుంది. పాలిచ్చే తల్లుల్లో రొమ్ము కేన్సర్, ఒవేరియన్ కేన్సర్ ప్రమాదం తగ్గుతుంది.

**తల్లి పాలు లోపిస్తే...**

తల్లి పాలు లోపించిన పిల్లలు భవిష్యత్తులో శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు, డయేరియా మొదలైన ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టే పాలివ్వలేనంత తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలిగిన తల్లులు మినహా ప్రతి మహిళా ప్రసవించిన వెంటనే బిడ్డకు పాలివ్వడం ఎంతో అవసరం. సిజేరియన్ ఆపరేషన్ అయిన తల్లులు సైతం సర్జరీ ముగిసిన అరగంట లోపే బిడ్డకు పాలివ్వవలసి ఉంటుంది.

**తొలి పదిహేను రోజులు కీలకం!**

చనుపాలతో తల్లీబిడ్డల అనుబంధం బలపడుతుంది. అయితే పసికందులకు పాలు తాగే పద్ధతిని తల్లులే నేర్పించాలి. చనుమొనల చుట్టూ ఉండే ఏరియోలా అనే నల్లని ప్రదేశం చుట్టూ బిడ్డ పెదవులు చుట్టుకునేలా బిడ్డకు పాలు తాగడం అలవాటు చేయాలి. ఆ పద్ధతిలోనే బిడ్డ నోట్లోకి పాలు చక్కగా చేరుకుంటాయి. బిడ్డ కూడా సరిపడా శక్తితో పాలను పీల్చుకోగలుగుతాడు. ఇలాంటి సక్కింగ్ రిఫ్లెక్స్ సక్రమంగా ఏర్పడితే తల్లి శరీరంలో ప్రొలాక్టిన్ అనే పాల తయారీకి తోడ్పడే హార్మోన్ సరిపడా ఉత్పత్తి అవుతూ ఉంటుంది. రొమ్ముల్లో ఉన్న పాలన్నిటినీ బిడ్డ తాగినకొద్దీ తిరిగి శరీరం తెలివిగా బిడ్డ ఆకలికి సరిపడా పాలను వెంటనే తయారుచేయడం మొదలుపెడుతుంది. కాబట్టి బిడ్డకు అసంపూర్తిగా కాకుండా ఒక వైపు 15 - 20 నిమిషాలు, రెండో వైపు 15 - 20 నిమిషాలు మార్చి మార్చి పాలు పట్టించాలి.

**రొమ్ముల్లో సలపరం, ఇన్‌ఫెక్షన్!**

కొంతమంది మహిళలకు పాలిచ్చే పద్ధతి గురించి అవగాహన ఉండదు. చనుమొనలనే పీల్చుకునేలా పిల్లలకు అలవాటు చేయడం వల్ల చనుమొనలు చిట్లి నొప్పి మొదలవుతుంది. దాంతో ఆ వైపు పాలివ్వడం మానేస్తారు. దాంతో రొమ్ముల్లో పాలు నిండుకుని, గడ్డకట్టి ఇన్‌ఫెక్షన్లు మొదలవుతాయి. ఇలా జరగకుండా ప్రారంభంలోనే నిప్ కేర్ ఆయింట్‌మెంట్లు, నిపుల్ షీల్డ్ వాడాలి. మరికొంతమంది మహిళల్లో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉండి, పిల్లలు తాగినా రొమ్ములు నిండుకుంటూనే ఉంటాయి. ఇలాంటివాళ్లు అదనపు పాలను పిండేయాలి. ఐదారుగంటలు పాలు రొమ్ముల్లో నిల్వ ఉండిపోతే ఇన్‌ఫెక్షన్ మొదలవుతుంది. అయితే పిండిన పాలు వృథా కాకుండా మిల్క్ బ్యాంకుకు దానం చేయవచ్చు. ఒకవేళ రొమ్ముల్లో పాల గడ్డలు ఏర్పడితే ప్రారంభంలో పాలను బ్రెస్ట్ పంప్‌తో పిండేసి, వేడి కాపడం పెట్టడం ద్వారా, ఇన్‌ఫెక్షన్ తీవ్రంగా ఉంటే మందులతో సమస్యను అదుపులోకి తీసుకురావచ్చు.

**మిల్క్ బ్యాంకులకు దానం చేయవచ్చు**

పీడియాట్రిక్ స్పెషాలిటీ కలిగిన హైదరాబాద్‌లోని నీలోఫర్, ఫెర్నాండెజ్, రెయిన్‌బో ఆస్పత్రుల్లో మిల్క్ బ్యాంకులు ఉన్నాయి. ఈ పాలు నెలలు నిండకుండా పుట్టి ఎన్ఐసియులో ఉన్న పిల్లలకు ఉపయోగిస్తారు. కాబట్టి పాల ఉత్పత్తి ఎక్కువగా ఉన్న తల్లులు పాలను సేకరించి, నాలుగు గంటల్లోగా బ్యాంకులకు అందించవచ్చు. తల్లిపాలలోని పోషకాలకు ప్రత్యామ్నాయం లేదు. ఫార్ములా పాలల్లో ప్రొటీన్లే తప్ప తల్లి పాలలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, ఇమ్యూనిటీని పెంచే సుగుణాలు ఉండవు.

**పాలు సరిపోతున్నాయా?**

పిల్లలకు రోజులో 8 నుంచి 12 సార్లు ప్రతి రెండు నుంచి మూడు గంటలకోసారి పాలు ఇస్తూ ఉండాలి. పిల్లలు రోజు మొత్తంలో 6 నుంచి 8 సార్లు పారదర్శకమైన మూత్రవిసర్జన చేస్తూ, నాలుగైదు సార్లు మలవిసర్జన చేస్తుంటే, బిడ్డకు పాలు సరిపోతున్నాయని అర్థం. అలాగే సరిపడా పాలు అందే పిల్లలు వయసుతో పాటు బరువు పెరుగుతూ, చలాకీగా కనిపిస్తారు. ఇలా కాకుండా పిల్లలు పసుపు రంగుతో చిక్కని మూత్రం తక్కువసార్లు విసర్జిస్తున్నా, రోజులో ఎక్కువ సమయం ఏడుస్తున్నా, బరువు పెరగకపోతున్నా పాలు సరిపోవడం లేదని తల్లులు గ్రహించాలి. ఇలాంటప్పుడు వైద్యులు సూచించే మిల్క్ ఫార్ములాలు వాడుకోవాలి.

**పాలను ఇలా నిల్వ చేసుకోవచ్చు**

ఉద్యోగినులు, వర్క్ ఫ్రం హోంలో ఉన్న మహిళలు బిడ్డ పాల గురించి చింతించవలసిన అవసరం లేదు. తల్లి పాలు గది ఉష్ణోగ్రతలో నాలుగు గంటలు, ఫ్రిజ్‌లోని చిల్లర్ కంపార్ట్‌మెంట్‌లో నాలుగు రోజుల పాటు, డీప్ ఫ్రీజర్‌లో ఆరు నెలల పాటు సురక్షితంగా ఉంటాయి. కాబట్టి అవసరానికి సరిపడా పాలను బ్రెస్ట్ పంప్‌తో సేకరించి, బ్రెస్ట్ మిల్క్ నిల్వ చేసే బ్యాగుల్లో నింపి నిల్వ చేసుకోవచ్చు. సురక్షితమైన ప్లాస్టిక్ లేదా గాజు కంటెయినర్లు కూడా ఉంటాయి. 30 మిల్లీలీటర్లు, 60 మిల్లీలీటర్ల బ్యాగుల్లో పాలను నిల్వ చేసుకుంటే అవసరానికి సరిపడా పాలనే ఉపయోగించుకునే వీలుంటుంది. ఫ్రీజర్‌లో నిల్వ చేసిన గడ్డకట్టిన పాలను వాడుకునే ముందు, ఒక రోజు పాటు చిల్లర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి, తర్వాత బయటకు తీసి గది ఉష్ణోగ్రతకు చేరుకునేవరకూ వెచ్చని నీళ్ల నింపిన గిన్నెలో ఉంచి వాడుకోవాలి. అంతేతప్ప మైక్రోవేవ్‌లో వేడి చేయడం లాంటివి చేయకూడదు.

**కొవిడ్ సోకిన తల్లులైతే?**

గర్భిణులూ, పాలిచ్చే తల్లులూ కొవిడ్ ఇన్‌ఫెక్షన్‌కు మినహాయింపు కాదు. అయితే కొవిడ్ సోకినంత మాత్రాన బిడ్డకు పాలివ్వకూడదనే నియమం లేదు. వెంటిలేటర్ మీద ఉన్న తల్లులు మినహా కొవిడ్ సోకిన తల్లులందరూ బిడ్డకు పాలివ్వవచ్చు. కొవిడ్ లక్షణాలు తగ్గిపోయి, కోలుకుంటున్న తల్లులందరూ బిడ్డలకు నిక్షేపంగా పాలివ్వవచ్చు. అయితే పాలిచ్చే సమయంలో తల్లులు మూడు పొరల మాస్క్ లేదా ఎన్95 మాస్క్ ధరించాలి. చేతులను 60% ఆల్కహాల్ కలిగిన శానిటైజర్‌తో శుభ్రం చేసుకోవాలి. ప్రసవం అయిన రెండు రోజుల లోపు ఉత్పత్తయ్యే ముర్రుపాలలో బిడ్డకు పరిపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించే యాంటీవైరల్, యాంటీ బ్యాక్టీరియల్, లైసోజైమ్స్, ఇంటర్‌ఫెరాన్స్ మొదలైన పోషకాలు ఉంటాయి. ఇవన్నీ బిడ్డలో సహజసిద్ధమైన వ్యాధినిరోధకశక్తిని పెంచేవే. కాబట్టే కొలస్ట్రమ్ కలిగి ఉండే తల్లి తొలి పాలను 'లిక్విడ్ గోల్డ్' అంటూ ఉంటారు. ఈ పాలు బిడ్డకు వ్యాక్సిన్‌తో సమానం. కాబట్టి తల్లి పాలకు బిడ్డను దూరం చేయకూడదు.

**ఫీడింగ్ ఆన్ డిమాండ్!**

పుట్టిన రెండు రోజులు: 5 - 7 మిల్లీలీటర్లు

వారం రోజులు: 20 - 25 మిల్లీలీటర్లు

వారం దాటితే: 40 - 65 మిల్లీలీటర్లు

నెల నిండితే: 80 - 150 మిల్లీలీటర్లు

పిల్లలు ఏడ్చిన ప్రతిసారీ పాలు పట్టించడం అవసరం. పాల అవసరం పిల్లల శరీర బరువు మీద కూడా ఆధారపడి ఉంటుంది. 3 కిలోల బరువున్న వారం రోజుల బిడ్డ రోజు మొత్తంలో 500 మిల్లీలీటర్ల పాలు తాగుతాడు. బిడ్డకు ఆరు నెలల వయసొచ్చే వరకూ తల్లి పాలే సరిపోతాయి. అదనపు ఆహారం అవసరం లేదు.

# సిరిధాన్యాలతో మధుమేహానికి చెక్

## క్రమం తప్పకుండా తింటే రోగం రివర్స్

## ఉడికించినా గ్లైసీమిక్ ఇండెక్స్ పెరగదు



వరి అన్నానికి బదులు సిరిధాన్యాలను(మిల్లెట్స్) ఆహారంగా తీసుకోవడం వల్ల టైప్-2 మధుమేహం వచ్చే అవకాశాలు బాగా తగ్గిపోతాయని, రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని తాజా అధ్యయనంలో తేలింది. మధుమేహ వ్యాధిగ్రస్థులు, వ్యాధి అంచున ఉన్న వాళ్లు, రాకుండా జాగ్రత్త పడాలనుకున్న వాళ్లు సిరిధాన్యాల భోజనంపై దృష్టి సారించాలని ఈ అధ్యయనం సూచిస్తోంది. హైదరాబాద్‌లోని ఇక్రిశాట్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ ఈ అధ్యయనంలో పాల్గొన్నాయి. 11 దేశాల్లో అధ్యయనం చేశారు. ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్ పేరుతో అధ్యయన పత్రాన్ని ప్రచురించారు. ప్రతీ రోజూ ఆహారంగా సిరిధాన్యాలను తీసుకున్న మధుమేహ రోగులకు రక్తంలో చక్కెర స్థాయిలు 12-17 శాతం, ప్రీ-డయాబెటిస్ వారికి 17 శాతం మేర తగ్గినట్లు అధ్యయనంలో తేలింది. సిరిధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల మధుమేహ రోగులు ప్రీ-డయాబెటిక్ స్థాయికి, ప్రీ-డయాబెటిక్ స్థాయిలో ఉన్న వారు సాధారణ వ్యక్తుల స్థాయికి వచ్చినట్లు గుర్తించారు. ఈ ఆహారంతో గ్లైసీమిక్ స్పందనలు కూడా బాగున్నట్లు తేలింది. వెయ్యి మందిపై దీర్ఘకాలంపాటు జరిగిన ఈ అధ్యయనాన్ని మధుమేహం మీద జరిగిన అతిపెద్ద క్రమబద్ధమైన సమీక్షగా ప్రకటించారు. మళ్లీ సిరిధాన్యాలను భారతీయుల దైనందిన ఆహారంలో భాగం చేయాలని ఈ అధ్యయనం సూచించింది. మొత్తం 11 రకాల సిరి ధాన్యాలను అధ్యయనం చేశారు. ఉడికించిన తర్వాత కూడా వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ పెరగడం లేదని గుర్తించారు. కొర్రలు, అండుకొర్రలు, సామలు, ఊదలు, అరికెలను సిరిధాన్యాలుగా పరిగణిస్తారు.

# ఈ జాగ్రత్తలు కీలకం!



మధుమేహులకు కొవిడ్ సోకే అవకాశాలు ఎక్కువ. కాబట్టి ఈ సమయంలో అప్రమత్తంగా ఉండడంతో పాటు, శరీరంలో చోటు చేసుకునే కొన్ని మార్పులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. అవేంటంటే...

రక్తంలో చక్కెర స్థాయి: రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రభావితం చేయడం ద్వారా వ్యాధినిరోధకశక్తి సన్నగిల్లుతుంది. కొవిడ్ వైరస్ సోకినప్పుడు అది నేరుగా పిత్తాశయం మీద దాడి చేసి, మధుమేహాన్ని తీవ్రం చేస్తుంది. కాబట్టి చక్కెరను అదుపులో ఉంచుకోవాలి.

కొవిడ్ న్యుమోనియా: మధుమేహం నియంత్రణలో లేనివారు కొవిడ్ బారిన పడినప్పుడు, వారికి న్యుమోనియా సోకితే పరిస్థితి విషమించే అవకాశాలూ ఎక్కువే! అధిక రక్తపోటు, మధుమేహం వైరస్ ఊపిరితిత్తుల మీద దాడి చేసే మార్గాలను సులభం చేస్తాయి.

ఆక్సిజన్: కొవిడ్ సోకిన మధుమేహుల్లో ఆక్సిజన్ శాచురేషన్ తగ్గే అవకాశాలు ఎక్కువ. వ్యాధి నిరోధకశక్తిని మధుమేహం తగ్గించి, ఆక్సిజన్ తగ్గుదల లక్షణాలను తీవ్రతరం చేస్తుంది. ఫలితంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఛాతీ నొప్పి, ఊపిరితిత్తుల సమస్యలు వేధిస్తాయి


# మధుమేహుల భోజనం ఇలా...

రోజుకు మూడు పూటలా భోజనం మధుమేహులకు వర్తించదు. రక్తంలో చక్కెర మోతాదును అదుపులో ఉంచుకోవడమే ప్రధాన ప్రక్రియగా మధుమేహుల దైనందిన జీవితం సాగుతూ ఉంటుంది. వీరిలో చక్కెర స్థాయి హఠాత్తుగా పడిపోతే నాడీవ్యవస్థ ఒడిదొడుకులకు లోనై మూర్ఛపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి వీరు రోజంతా చక్కెర స్థాయిలు స్థిరంగా కొనసాగడానికి తోడ్పడేలా ఆహార నియమాలు కొనసాగించాలి. ఇందుకోసం....

టైప్2 డయాబెటిస్: రోజు మొత్తంలో ఎక్కువసార్లు తక్కువ పిండిపదార్థాలు తీసుకోవడం ద్వారా చక్కెర స్థాయిని నిలకడగా ఉంచుకోవడం ఈ కోవకు చెందినవారు చేయవలసిన పని. ఒకేసారి భారీ భోజనం చేస్తే మందులు తీసుకుంటున్నా, చక్కెర విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి పిండిపదార్థాలు, గ్లూకోజ్ పరిమాణాలు రోజంతా సమంగా అందేలా స్వల్ప పరిమాణాల్లో, స్వల్ప విరామాలతో ఆహారం తీసుకోవాలి.

## నడకతో గుండెకు రక్ష

గుండెపోటుకు గురైన వాళ్లు వారం మొత్తంలో మూడు నుంచి నాలుగు గంటల పాటు నడవగలిగితే డెత్ రిస్క్ అవకాశాలు 54 శాతం తగ్గుతాయని ఓ అధ్యయనంలో తేలింది. మెడికల్ జర్నల్ 'న్యూరాలజీ' అనే ఆన్‌లైన్ పత్రికలో ప్రచురితమైన ఆ అధ్యయనంలో గుండెపోటు బారిన పడినవాళ్లు వారం మొత్తంలో కనీసం మూడు నుంచి నాలుగు గంటల పాటు నడవడం లేదా వారం మొత్తంలో మూడు నుంచి నాలుగు గంటల పాటు సైకిల్ తొక్కడం లేదా అంతే సమానమైన ప్రభావంతో కూడిన వ్యాయామాలు చేయడం వల్ల వారి డెత్ రిస్క్ 54 శాతం తగ్గుతుందని చెప్పడం జరిగింది. మరీ ముఖ్యంగా ఇలాంటి శారీరక వ్యాయామంతో యువకులకు ఎక్కువగా లాభం చేకూరే వీలుందని కూడా ఈ అధ్యయనం ద్వారా తేలింది. 75 ఏళ్ల కంటే తక్కువ వయస్కులు ఆ మాత్రం వ్యాయామం చేయడం వల్ల వారిలో మరణించే అవకాశాలు 80 శాతం తగ్గుతాయి. గుండెపోటుకు గురైన వ్యక్తుల పరిపూర్ణ ఆరోగ్యానికి దోహదపడే జీవనశైలి రూపకల్పనలో భాగంగా జరిపిన అధ్యయనం ద్వారా ఈ ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. కాబట్టి గుండెపోటుకు గురైన వ్యక్తులు రోజుకు 30 నిమిషాల నడక లేదా సైక్లింగ్ లాంటి వ్యాయామాలను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి.




# మధుమేహులూ జాగ్రత్త

మధుమేహులకు కొవిడ్ సోకడం మూలంగా తలెత్తే రుగ్మతలు భిన్నంగా ఉంటాయి. సత్వరం, సమర్థమైన చికిత్స తీసుకోగలిగితే ఈ రుగ్తల నుంచి పూర్తిగా కోలుకునే వీలుంటుంది.

డయాబెటిక్ కీటోఅసిడోసిస్: అదుపు తప్పిన మధుమేహం ఉన్నవారికి కొవిడ్ సోకడం మూలంగా డయాబెటిక్ కీటోఅసిడోసిసకు గురవుతారు. వీరి రక్తంలో కీటోన్స్ అనే యాసిడ్లు విపరీతంగా పెరిగిపోతాయి. ఈ పరిస్థితి ప్రాణాంతకం.

మ్యూకోర్‌మైకోసిస్: అదుపుతప్పిన మధుమేహానికి కొవిడ్ జతైతే, మ్యూకోర్‌మైకోసిస్ తప్పదు. అత్య?ధిక చక్కెర స్థాయిలు, కొవిడ్ చికిత్సలో భాగంగా వాడిన స్టిరాయిడ్లు, కొవిడ్ ఇన్‌ఫెక్షన్... ఈ మూడూ తోడైనప్పుడు ఇమ్యూనిటీ స్థాయి తీవ్రంగా పడిపోయి, మ్యూకోర్‌మైకోసిస్ బారిన పడే అవకాశాలు పెరుగుతాయి.

న్యుమోనియా: కొవిడ్ 19 బారిన పడిన మధుమేహుల్లో చక్కెర స్థాయి నియంత్రణ తప్పితే, కొవిడ్ 19తో కూడిన న్యుమోనియా తలెత్తే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి.

కాబట్టి మధుమేహులు కొవిడ్ కాలంలో మరింత అప్రమత్తంగా నడుచుకుంటూ మధుమేహాన్ని మందులతో, ఆరోగ్యకరమైన జీవనశైలితో అదుపులో ఉంచుకోవాలి.



# 'చంద్రముఖి' సీక్వెల్లో అనుష్క?



చంద్రముఖి .. 2005 ఏప్రిల్ 14వ తేదీన విడుదలైన ఈ సినిమా తెలుగు .. తమిళ భాషల్లో సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. రజనీకాంత్ .. నయనతార .. ప్రభు .. జ్యోతిక ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్ని నమోదు చేసింది. విద్యాసాగర్ సంగీతం ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'రా రా .. ' అంటూ చంద్రముఖి పాడే పాట ఈ సినిమాకి ప్రాణంగా నిలిచింది. ఒక సినిమాను ప్రభావితం చేయగల అలాంటి పాట ఇంతవరకూ మళ్లీ రాలేదనే చెప్పాలి. ఆత్మలు .. ప్రతీకారాలు .. ఆవహించడాలు వంటి కథలు గతంలో చాలానే వచ్చాయి. కానీ హారర్ కు సైన్స్ ను జోడించి .. కామెడీని కలిపి అందించిన దర్శకుడు పి.వాసు ప్రతిభ కారణంగా ఈ సినిమా రజనీ కెరియర్లోనే చెప్పుకోదగిన సినిమాగా నిలిచింది. భయపెట్టడానికి భయంకరంగా మేకప్ చేయకుండా .. ఎక్కడ రక్తపాతం చూపించకుండా వాసు ఈ కథను నడిపించిన తీరుకు ప్రశంసలు దక్కాయి. అప్పటి నుంచి కూడా ఆయన ఈ సినిమాకి సీక్వెల్ చేయడానికి ప్రయత్నిస్తూ వస్తున్నాడు. కానీ రజనీ మళ్లీ ఈ కథను టచ్ చేయడానికి అంతగా ఆసక్తిని చూపడం లేదనే వార్తలు వచ్చాయి. అందువల్లనే నేమో హారర్ సినిమాల స్పెషలిస్ట్ గా మార్కులు కొట్టేసిన లారెన్స్ తో ఈ సినిమాను రూపొందించడానికి వాసు సిద్ధమవుతున్నాడని అంటున్నారు. ఇంతకుముందు ఈ ఇద్దరి కాంబినేషన్లో వచ్చిన 'శివలింగ' తెలుగు .. తమిళ ప్రేక్షకులను భయపెడుతూనే ఆదరణ పొందింది. అందువలన మరోసారి రంగంలోకి దిగుతున్నారు. స్క్రిప్ట్ తో .. నిర్మాతలతో వాసు సిద్ధంగా ఉన్నాడు. టైటిల్ రోల్ కోసం అనుష్క అయితే బాగుంటుందని భావించిన ఆయన ఆమెను సంప్రదిస్తున్నట్టుగా తెలుస్తోంది. చంద్రముఖి సీక్వెల్ కి అనుష్క తగిన నాయిక అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పైగా తెలుగు .. తమిళ భాషల్లో ఆమెకు విపరీతమైన క్రేజ్ ఉంది .. అందుకు తగిన మార్కెట్ ఉంది. అందువలన ఆమె కోసం గట్టిగానే ట్రై చేస్తున్నారట. 'నిశ్శబ్దం' తరువాత అనుష్క మరో తెలుగు సినిమా ఒప్పుకోలేదు. 'సింగం 3' తరువాత తమిళంలో మరో సినిమా చేయలేదు. అభిమానులు మాత్రం ఆమె నుంచి మరో సినిమా ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆమెను ఒప్పిస్తే ఈ సినిమాకి ఒక్కసారిగా బజ్ పెరిగిపోతుందని భావిస్తున్నారట. మరి అనుష్క ఒప్పుకుంటుందో లేదో చూడాలి.

## బాలయ్య భార్య కాబట్టే బరువు పెరుగుతుందట !




హీరోయిన్ శృతి హాసన్ ప్రస్తుతం లావు పెరిగే పనిలో పడింది. ఎందుకు ఈ అదనపు లావు అంటే.. నటసింహం బాలయ్య గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో రాబోతున్న ఫుల్ యాక్షన్ ఎంటర్టైనర్ లో శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఆమెను ఈ సినిమాలో హీరోయిన్ గా ఫైనల్ చేశారని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఇక ఈ సినిమాలో ఒక సాధారణ హౌస్ వైఫ్ పాత్రలో ఆమె నటిస్తోంది. భార్య పాత్ర కాబట్టి.. కాస్త బరువు పెరిగితే బాగుంటుందని శృతి హాసన్ బరువు పెరుగుతుంది. అయితే ఈ వార్తకు సంబంధించి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. నిజానికి మొదట ఈ సినిమాలో బాలయ్య సరసన వేరే హీరోయిన్స్ పేర్లు కూడా వినిపించాయి. కానీ మలినేని గోపీచంద్, శృతి హాసన్ ను హీరోయిన్ గా ఫిక్స్ చేశాడట. గోపీచంద్ మలినేని శృతి హాసన్ తో ఇప్పటికే రెండు సినిమాలు చేశాడు. అందుకే ఇప్పుడు బాలయ్య తో చేయబోయే సినిమాలో కూడా ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారట.

# రెమ్యునరేషన్లో బుట్టబొమ్మ తగ్గేదేలే..



కొంత మందికి వద్దు బాబోయ్ అన్నా సరే కాలం అలాగే కలిసి వచ్చేస్తుంటుంది. అదే ఇప్పుడు బుట్టబొమ్మ పూజా హెగ్డే విషయంలో జరుగుతోంది. అతి తక్కువ టైమ్ లోనే టాలీవుడ్ లో క్రేజీ స్టార్ హీరోయిన్ గా మంచి గుర్తింపుని సొంతం చేసుకుంది పూజా హెగ్డే. చేసింది తక్కువ సినిమాలే అయినా క్రేజీ స్టార్ ల సరసన నటించే అవకాశాన్ని సొంతం చేసుకుంది. తమిళ సినిమాతో కథానాయికగా కెరీర్ ప్రారంభించిన పూజా హెగ్డే అంచలంచెలుగా తన ప్రాభవాన్ని చాటుకుంటూ వస్తోంది. తమిళ ..తెలుగు ..హిందీ భాషల్లో వరుస చిత్రాలు చేస్తూ మిగతా హీరోయిన్ లకి షాకిస్తోంది. తెలుగులో ప్రభాస్ తో రాధేశ్యామ్ రామ్ చరణ్ కు జోడీగా ఆచార్యలో నటిస్తున్న పూజా తమిళ స్టార్ హీరో ఇళయదళపతి విజయ్తో బీస్ట్లో తొలిసారి జతకడుతోంది. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీకి పూజా హెగ్డే అత్యంత భారీ స్థాయిలో పారితోషికాన్ని డిమాండ్ చేయడమే కాకుండా సొంతం చేసుకున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో పారితోషికం పరంగా తమిళంలో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలుగుతున్న నయనతారని బీట్ చేసిందని చెబుతున్నారు. బీస్ట్ కోసం పూజా హెగ్డే 5 కోట్లు పారితోషికం తీసుకుంటోందట. నయనతార ఒక సినిమాకు 4 కోట్లు వసూలు చేస్తుంటే పూజ బీస్ట్ కోసం 5 కోట్లు వసూలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటి వరకు నయనతార తరువాత అత్యంత భారీ స్థాయిలో పారితోషికం అందుకుంటున్న హీరోయిన్ గా కీర్తి సురేష్ నిలిచింది. ఆ తరువాత స్థానాన్నిరౌడీ హీరోయిన్ రష్మిక మందన్న దక్కించుకుంది. తాజా పరిణామాల నేపథ్యంలో నయనతార రెండవ స్థానానికి పడిపోగా.. కీర్తి సురేష్ రష్మిక మందన్న మూడు నాలుగు స్థానాలకు పడిపోయారు.

## 'భీమ్లా నాయక్' నుంచి తప్పుకున్న టాలెంటెడ్ హీరోయిన్..?




టాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితమే. తమిళ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ.. ఇటీవల 'టక్ జగదీశ్' చిత్రంలో కనబరిచిన అభినయానికి ఆడియన్స్ అందరూ ఫిదా అయ్యారు. 'రాంబంటు' సినిమాలో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన ఐశ్వర్య.. 'కౌసల్య కృష్ణమూర్తి' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. ఈమె అలనాటి నటుడు రాజేష్ కుమార్తె.. హాస్యనటి శ్రీలక్ష్మి మేనకోడలు. కెరీర్ ప్రారంభం నుంచీ గ్లామర్ షో కు దూరంగా నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో మాత్రమే నటిస్తూ వస్తోంది. తెలుగులో 'వరల్డ్ ఫేమస్ లవర్' 'మిస్ మ్యాచ్' వంటి చిత్రాల్లో నటించింది. ఈ క్రమంలో 'భీమ్లా నాయక్' చిత్రంలో నటించాల్సి ఉండగా.. ఐశ్వర్య ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు లేటెస్టుగా టాక్ వినిపిస్తోంది. పవన్ కళ్యాణ్ - రానా దగ్గుబాటి కాంబినేషన్ లో రూపొందుతున్న తాజా చిత్రం "భీమ్లా నాయక్". ఇందులో పవన్ కు జోడీగా నిత్యా మీనన్.. రానా భార్య పాత్రలో ఐశ్వర్య రాజేష్ ను తీసుకున్నారు. ఈ విషయాన్ని నిర్మాత మీడియా ముఖంగా వెల్లడించారు. అయితే డేట్స్ సమస్య వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి ఆమె తప్పుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఈ చిత్రంలో తన పాత్ర నిడివి తక్కువగా ఉండటం.. పెద్దగా ప్రాధాన్యత కూడా లేకపోవడంతో ఐశ్వర్య ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాక్ నడుస్తోంది. కారణం ఏదైనా సాగర్ కె చంద్ర దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'అయ్యప్పనుమ్ కొశీయుమ్' రీమేక్ నుంచి టాలెంటెడ్ బ్యూటీ తప్పుకుందనే వార్తలు మాత్రం గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐశ్వర్య స్థానంలో మలయాళ నటి సంయుక్తా మీనన్ ను తీసుకోవాలని మేకర్స్ నిర్ణయించుకున్నారని సమాచారం. ఇకపోతే తమిళంలో వరుస అవకాశాలు దక్కించుకుంటూ స్టార్ స్టేటస్ అందుకున్న ఐశ్వర్య రాజేష్.. ఇటీవల కాలంలో తెలుగులో రాణించడానికి ట్రై చేస్తోంది. ఈ క్రమంలోనే 'టక్ జగదీష్' లో గుర్తుండిపోయే పాత్ర పోషించింది. సాయి ధరమ్ తేజ్ సరసన ఈ బ్యూటీ నటించిన 'రిపబ్లిక్' సినిమా అక్టోబర్ 1న రిలీజ్ అవుతోంది. అలానే ఈమె ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న మలయాళ రీమేక్ 'ది గ్రేట్ ఇండియన్ కిచెన్' సినిమా షూటింగ్ దశలో ఉంది. వీటితో పాటుగా మరో మూడు తమిళ చిత్రాల్లో ఐశ్వర్య రాజేష్ హీరోయిన్ గా నటిస్తోంది.

# ఉపేంద్ర హీరోగా వర్మ సినిమా?




సాధారణంగా ఒక సినిమా ఎనౌన్స్ చేయడానికి ముందు చాలా కసరత్తు జరుగుతుంది. చర్చల పేరుతో తర్జనభర్జనలు జరుగుతాయి. అన్ని వైపులా నుంచి అంతా సవ్యంగా ఉందనే నమ్మకం కుదిరినప్పుడే అధికారిక ప్రకటన వస్తుంటుంది. కానీ అలాంటివేం లేకుండా .. పెద్దగా టెన్షన్స్ పెట్టుకోకుండా తన తదుపరి ప్రాజెక్టులను గురించి చాలా సింపుల్ గా ప్రకటించే దర్శకుడిగా ఒక్క రామ్ గోపాల్ వర్మనే కనిపిస్తారు. ఎలాంటి హడావిడి లేకుండా ఏ సమయంలో నైనా .. ఏ సందర్భంలోనైనా తన నెక్స్ట్ మూవీ గురించి ఎనౌన్స్ చేసేయడం ఆయన ప్రత్యేకత. అలాంటి వర్మ తాజాగా కన్నడ సీనియర్ స్టార్ హీరో ఉపేంద్రతో ఒక సినిమా చేయనున్నట్టుగా చెప్పారు. నిన్న ఉపేంద్ర పుట్టినరోజు. ఈ సందర్భంలోనే ఆయనతో తాను ఒక యాక్షన్ సినిమా చేయనున్నట్టు వర్మ ట్విట్టర్ వేదికగా చెప్పారు. అయితే అందుకు ఉపేంద్ర వైపు నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాలేదు. ముందుగానే తమ మధ్య మాటలు నడిచినట్టుగా ఆయన స్పందించనూ లేదు. దాంతో వర్మ సరదాగా ఒక మాట వేశాడేమో .. అందులో నిజం లేదోమో అనే సందేహాలు సహజంగానే తలెత్తుతున్నాయి. ఎందుకంటే వర్మ ఏదో ఒక సినిమాను గురించి ప్రకటించడం .. ఆ తరువాత ఆ ప్రాజక్టు గురించిన ఊసెత్తక పోవడం ఆయనకి అలవాటే. ఆయన నుంచి పోస్టర్ల వరకూ వచ్చి పత్తా లేకుండా పోయిన ప్రాజెక్టులు చాలానే ఉన్నాయి. అందువలన ఉపేంద్రతో సినిమా నిజంగానే ఉంటుందా? అనే డౌట్ ఫిల్మ్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. ఇటీవల 'డియర్ మేఘ' సినిమా ఫంక్షన్ లో ఆ సినిమా హీరో ఆదిత్ అరుణ్ తో తాను ఓ సినిమా చేయనున్నట్టు అక్కడికక్కడే వర్మ మైకులో చెప్పేశారు. అప్పటి వరకూ తనకి కూడా ఆ విషయం తెలియదని ఆదిత్ అరుణ్ చెప్పడం కొస మెరుపు.

# శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా చుట్టు బిగిస్తున్న ఉచ్చు




అశ్లీల వీడియోల కేసులో హీరోయిన్ శిల్పాశెట్టి భర్త రాజ్ కుంద్రా అరెస్ట్ వ్యవహారం బాలీవుడ్ ను షేక్ చేసింది. అనేకమంది నటీనటులు మోడల్స్ రాజ్ కుంద్రాతో తమకు ఎదురైన అనుభవాలను బహిరంగంగా చెబుతుండడంతో ఆయన చిక్కుల్లో పడ్డాడు. ఈ వ్యవహారంలో చాలా మంది పేర్లు బయటకు వస్తుండడంతో ఎప్పుడు ఎవరి మెడకు ఇది చుట్టుకుంటుందోనని టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికే ముంబై పోలీసులు రాజ్ కుంద్రాను తమ కస్టడీలోకి తీసుకన్న విషయం తెలిసిందే. తాజాగా శిల్పాశెట్టి ఈ కేసుకు సంబంధించి పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. 'తాను కెరీర్ లో బిజీగా ఉన్న కారణంగా తన భర్త ఏం చేస్తున్నారు అనే విషయాలు తనకు తెలిసేవి కాదని' పేర్కొన్నారు. ఆయన లావాదేవీలకు సంబంధించిన విషయాలు కూడా తనకు తెలియవు అంటూ పేర్కొన్నారు. దీంతో ఈ కేసు మరో మలుపు తిరిగినట్టు అయ్యింది. ఈ క్రమంలోనే బాలీవుడ్ హాట్ బ్యూటీ షెర్లిన్ చోప్రా చేసిన వ్యాఖ్యలు మరిత సంచలనానికి దారితీశాయి. తమ యాప్ లో అశ్లీల చిత్రాల్లో నటించాలంటూ రాజ్ కుంద్రా అతడి క్రియేటివ్ డైరెక్టర్ తనను వేధించేవాళ్లు అంటూ ఆమె పేర్కొన్నారు. ఇక భర్త వ్యాపారాలు వ్యవహారాల గురించి శిల్పాశెట్టి తెలియదనడం ఎంతవరకూ నిజమో మీరు మిమ్మల్ని ప్రశ్నించుకోండి అంటూ షెర్లిన్ చోప్రా తాజాగా ఒక వీడియోను విడుదల చేసింది. షెర్లిన్ చేసిన తాజా వ్యాఖ్యలతో రాజ్ కుంద్రా కేసు మరింత జఠిలం అవుతోంది. మరి ఈ కేసుపై ముంబై పోలీసులు రాజ్ కుంద్రాకు కఠిన శిక్ష విధించాలనే నిర్ణయం తీసుకుంటే రాజ్ కుంద్రా భవిష్యత్ మరింత అంధకారమవుతుంది.

# కాబోయే భర్తకు సర్ ప్రైజ్ ఇచ్చిన నయన్




ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్నా.. నయనతార దారి కాస్త భిన్నం. సాధారణంగా హీరోయిన్ల సినీరంగంలో పదేళ్లు అంటే ఎక్కువ. అందుకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు గడుస్తున్నా.. నయన్ డిమాండ్ తగ్గట్లేదు సరికదా.. అంతకంతకూ పెరగటమే తప్పించి.. తగ్గే ప్రసక్తే కనిపించదు. 36 ఏళ్ల ఈ ముద్దుగుమ్మ ఇప్పటికి అగ్రశ్రేణి హీరోయిన్ గా చెలామణీ అవుతున్నారు. ఆమె ఓకే అనాలే కానీ సినిమాలు తీసేందుకు రెఢీగా ఉండే వారెందరో. రీల్ లైఫ్ లో సక్సెస్ కు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఆమె.. వ్యక్తిగత జీవితంలో మాత్రం అంత సక్సెస్ లేదనే చెప్పాలి. అన్నింటికి మించిన గతంలో ఆమె ప్రేమలు ఫెయిల్ కావటం తెలిసిందే. ఇలాంటివేళ.. ఆమె 'నేను రౌడీనే' చిత్ర షూటింగ్ లో విఘ్నేశ్ లో ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారటం.. అది కాస్తా ఎంగేజ్ మెంట్ వరకు వెళ్లటం తెలిసిందే. ఈ మధ్యనే వారి ఎంగేజ్ మెంట్ జరిగింది. ఇదిలా ఉంటే.. శనివారం విఘ్నేశ్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా తానెంతో బిజీ షెడ్యూల్ లో ఉన్నప్పటికీ.. కాబోయే భర్త మీద తనకున్న కొండంత ప్రేమను ప్రదర్శించి సర్ ప్రైజ్ చేసింది నయనతార. విఘ్నేశ్ స్నేహితుల్ని అతని బర్త్ డే పార్టీకి పిలిచి.. గ్రాండ్ గా నిర్వహించింది. దీంతో.. విఘ్నేశ్ ఫిదా అయ్యాడు. నయన్.. తన జీవితంలో భాగమైనందుకు.. వరుస షూటింగ్స్ ఇతర పనులతో ఫుల్ బిజీగా ఉన్నప్పటికి తన కోసం ఇంత అందమైన సర్ ప్రైజ్ ఇచ్చినందుకు థ్యాంక్స్ తంగమై' అంటూ పొగిడేశారు. తన బర్త్ డే వేళ నయన్ ప్లాన్ చేసిన పార్టీకి సంబంధించిన ఫోటోల్ని షేర్ చేశాడు. విఘ్నేశ్ చెప్పినట్లే.. నయన్ చాలా భారీగా పార్టీని ప్లాన్ చేసిన వైనం ఫోటోల్ని చూసినంతనే ఇట్టే అర్థం కాక మానదు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989